



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


## అత్యున్నత సేవలతో మార్గదర్శిగా నిలుస్తున్న జిల్లా కలెక్టర్ డికే బాలాజీ

● 2 సంవత్సరాల ప్రస్థానంలో అభివృద్ధిలో... సంక్షేమం లో జిల్లాలో చెరగని ముద్ర వేసుకుంటున్న కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ



- 8లో


| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 8 | ది. 4-4-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 8 | Date : 4-4-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


# దేశానికి ఫ్యూచర్ సిటీ అమరావతి

- వైసీపీ నాశనం చేస్తే -మేం శాసనం చేశాం
- దేశమంతా మద్దతిస్తే వైసీపీ ఒక్కటే వ్యతిరేకించింది
- పార్లమెంటులో చేసిన చట్టాన్నీ గౌరవించరా?
- వైసీపీకి రాష్ట్ర ప్రజలు, వారి ప్రయోజనాలంటే లెక్కలేదు
- ఇక అమరావతిని ఎవరూ మార్చలేరు,కదల్చలేరు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** ఒక్క వైసీపీ మినహా దేశంలోని అన్ని పార్టీలు ఏపీ రాజధాని అమరావతికి అండగా నిలిచాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో అన్ని రాజకీయ పార్టీలూ, ఎంపీలు అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లుపై మద్దతు పలికితే ఒక్క వైసీపీ ఎంపీలు మాత్రమే వ్యతిరేకించి వాకౌట్ చేశారని వ్యాఖ్యానించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావం, రాజధాని ఏర్పాటు, అమరావతి ఎంపిక, వైసీపీ కుట్రలు, రాజధాని రైతుల ఉద్యమం, అసెంబ్లీ, మండలిలో జరిగిన పరిణామాలు, న్యాయ పోరాటం, రాజధాని పునర్నిర్మాణం వంటి అంశాలను సీఎం వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఒక్క పార్టీ మినహా దేశంలోని పార్టీలన్నీ రాజధానికి అండగా నిలిచాయి. లోక్ సభ, రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తూ 50 పార్టీలు ఉంటే వాటిల్లో వైసీపీ మినహా అన్ని పార్టీలు అమరావతికి మద్దతు ఇచ్చాయి. రాష్ట్రపతి ఆమోదం తర్వాత దీనికి పూర్తి స్థాయి చట్టబద్ధత వస్తుంది. అన్ని విధాలా సహకరించిన ప్రధాని మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు. లోక్ సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్ పార్లమెంటులో ఉండే అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు కృతజ్ఞతలు. రాజకీయ వైరుధ్యాలు, వ్యక్తిగతంగా భిన్నాభిప్రాయాలున్నా అన్ని పార్టీలు సహకారం ఇచ్చాయి. కొందరికి రాష్ట్రం గురించి తెలియదు.. ఈ రాష్ట్రంతో అవసరం కూడా ఉండకపోవచ్చు...కానీ అలాంటి పార్టీలు కూడా రాజధాని చట్ట బద్దత కల్పించే బిల్లుకు సహకరించాయి. అనుకూలంగా ఓటేశాయి. కానీ ఈ రాష్ట్రంలో ఓట్లు పొంది, ఇక్కడి నుంచి ఎంపీలుగా ఎన్నికైన వ్యక్తులు ఈ రాష్ట్రానికే ద్రోహం చేసేలా వ్యవహరించారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించారు. దేశంలోని పార్టీలన్నీ ఓవైపు ఉంటే... వైసీపీ మాత్రం మరోవైపు నిలిచింది. వైసీపీ మాత్రమే రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించింది. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రాంతీయ పార్టీలు సహకరిస్తాయి. కానీ రాష్ట్రం నాశనమైనా పర్వాలేదనే రీతిలో జగన్ సూచనల మేరకు వైసీపీ ఎంపీలు వ్యవహరించారు. అమరావతి నాశనమై పోయినా పర్వాలేదనుకున్నారు. కానీ మనం దానిపై శాసనం చేసుకున్నాం. కేంద్ర ప్రభుత్వ రాజ ముద్రతో 5 కోట్ల ఆంధ్రుల ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేరాయి. అమరావతిని ఇక భవిష్యత్తులో ఎవరూ ఏమీ చేయలేరు."అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

**ప్రతీ ఇటుకా పేర్చుకుంటూ వచ్చాం...** "విభజన సమయంలో రెండు రాష్ట్రాల్లోనూ భావోద్వేగాలు ఉన్నాయి. చాలా అంశాలకు పరిష్కారం చూపకుండానే విభజన జరిగింది. ఆర్థిక కష్టాలు, రాజధాని లేదు, వనరులు లేవు అన్నీ ఇబ్బందులే. అప్పాయింటెడ్ డే జూన్ 2 కంటే ముందే పోలవరం 7 ముంపు మండలాలు ఏపీలో కలపాలని కోరాను. రాజధాని లేకుండా విజయవాడకు వచ్చాం. ఇరిగేషన్ ఎస్ఈ కార్యాలయంలో ఆఫీసు ఏర్పాటు చేసుకుని, బస్సులో బస చేసి కార్యకలాపాలు ప్రారంభించాం. శివరామకృష్ణన్ కమిటీని కేంద్రం ఏర్పాటు చేస్తే 46 శాతం మంది ప్రజలు విజయవాడ- గుంటూరు మధ్య రాజధానికి ఏర్పాటుకు అనుకూలమన్నారు. ఆ సంకల్పంలో భాగమే ఉత్తరాంధ్ర-దక్షిణాంధ్ర, రాయలసీమల మధ్య సమాన దూరంలో ప్రాంతాన్ని ఎంపిక చేశాం. కనెక్టివిటీ పరంగా, భౌగోళికంగా, చారిత్రత్మక ప్రదేశంగా రాజధానిగా ఎంపిక చేసి ప్రణాళికలు చేశాం. అమరావతి ప్రాంతాన్ని రాజధానిగా ఎంపిక, భూ సమీకరణ, సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేశాం. సింగపూర్ ఒక్క పైసా తీసుకోకుండా మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చింది. పిలుపు ఇవ్వగానే 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలను ఇచ్చారు. ప్రభుత్వ భూమి కూడా కలిపితే 54 వేల ఎకరాలు అందుబాటులోకి వచ్చింది. అభివృద్ధిలో రైతులను కూడా భాగస్వాములను చేసేలా వినూత్నమైన ల్యాండ్ పూలింగ్ స్కీమ్ తెచ్చాం. తమ భవిష్యత్తు బాగుంటుందని రైతులకూ విశ్వాసం కలిగింది. జరీబు భూములిచ్చిన వారికి 450 కమర్షియల్, 1000 గజాలు రెసిడెన్షియల్ రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చాం. ప్రతీ ఏటా యాన్యుటీ కూడా రైతులకు ఇస్తున్నాం. భూమి లేని రైతులకు కూడా పెన్షన్లు అదనంగా ఇస్తున్నాం. భూములు ఇచ్చిన వారంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతోనే ఇవన్నీ చేశాం. సిటీ రీజియన్ 56 మండలాలు, 8603 చదరపు కిలోమీటర్ల మేర, 117 చదరపు కిలోమీటర్ల క్యాపిటల్ సిటీని నిర్దేశించాం. సింగపూర్ మాస్టర్ ప్లాన్ తో నిర్మాణం ప్రారంభించేందుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. దేశంలో ఉండే పవిత్రమైన దేవాలయాలు, ప్రార్ధనా లయాల నుంచి మట్టిని, నదుల నుంచి నీటిని తెప్పించాం. ప్రధాని కూడా పార్లమెంటు నుంచి మట్టిని, యమునా జలాలను తీసుకువచ్చారు. పార్లమెంటు, యావత్ దేశం అంతా అండగా ఉంటుందనే ఆ మట్టిని, నీటిని తెచ్చినట్టు ప్రధాని చెప్పారు. 11 నెలల్లో సచివాలయం, అసెంబ్లీ భవనాలను నిర్మించాం. 2016 జూన్ నుంచే ప్రభుత్వ కార్యకలాపాలన్నీ అమరావతి నుంచే నిర్వహించాం. 9 నగరాలుగా అమరావతిని నిర్మించాలని ప్రణాళికలు చేశాం.

# తెలంగాణను టెక్స్‌టైల్ రాజధానిగా మారుస్తాం: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఏషియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ 2026లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచంలోని ప్రతి దేశంలో ప్రజలు ధరించేలా చేయాలన్నదే తన ఆశయమని అన్నారు. టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు. పెట్టుబడిదారులకు అవసరమైన భూమి, విద్యుత్, నీరు, రాయితీలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అనుమతులు కూడా వేగంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. "మీకు విజన్ ఉంటే, మీకు సరైన భాగస్వాములం మేమే. కలిసికట్టుగా ప్రపంచాన్ని మార్చగల టెక్స్‌టైల్ వ్యవస్థను నిర్మిద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వస్త్రాలకు ఘనమైన చరిత్ర ఉందని, పోచంపల్లి ఇక్కత్, గద్వాల చీరల నుంచి వరంగల్ దర్రీల వరకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని సీఎం గుర్తుచేశారు. దేశంలోనే అత్యధికంగా నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని తెలిపారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అందుబాటులో ఉందని వివరించారు. హైదరాబాద్ ఫిల్మ్ ప్రొడక్షన్‌కు హబ్‌గా మారుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలు ఏర్పాటు చేస్తున్నాయని సీఎం అన్నారు. బాలీవుడ్‌తో పాటు ఇప్పుడు హాలీవుడ్ కూడా హైదరాబాద్ వైపు చూస్తోందని, సినిమా పరిశ్రమ ఫ్యాషన్ అవసరాలను స్థానికంగానే తీర్చేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తామని, యువతకు, ముఖ్యంగా మహిళలకు నైపుణ్య శిక్షణ ఇస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# ఇరిగేషన్ పనుల అంచనాల తయారీలో అధికారుల అలసత్వం

- అధికారులు తీరు మార్చుకోవాలన్న మంత్రి నిమ్మల.
- ఆదివారంలోగా అంచనాలు సమర్పించాలని ఆదేశం.
- సిఈలతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి నిమ్మల రామానాయుడు.



**అమరావతి,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** గతంలో ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా కాకుండా, ఇరిగేషన్ అధికారులు తీరు మార్చు కోవాలని హెచ్చరించారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఈలతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన మంత్రి నిమ్మల నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత, వంటి పనులకు సంబందించిన అంచనాల తయారీపై సమీక్ష నిర్వహించారు. ఆయా పనులకు సంబందించి మార్చి 25వ తేదీలోపు నియోజకవర్గాల వారీగా అంచనాలు రూపొందించి పంపించాలని ఆదేశించి నా, ఇప్పటి వరకు కొంత మంది చీఫ్ ఇంజనీర్లు సరిగా అంచనాలు సమర్పించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారాయన. కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, మట్టి పూడిక తీత వంటి పనులు చేయడానికి ఏప్రియల్, మే, నెలలో మాత్రమే అవకాశం ఉంటుంది. ఆతరువాత ఖరీఫ్ సీజన్ మొదలైతే పనులు చేయడానికి అవకాశం ఉండదని, గతంలో ఏప్రియల్, మే నెలలో చేయాల్సిన పనులకు జూన్ లో అనుమతులు ఇచ్చేవారని, పనులు మొదలుపెట్టిన వెంటనే కాలువలకు నీళ్ళు వదిలేవారని, దీంతో పనులు సగంలోనే వదిలేయాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ఇలా చేయడం వల్ల ఆయకట్టు చివరన ఉన్న పొలాలకు సాగు నీరందక రైతులు ఇబ్బందిపడాల్సి వస్తుందని, ఇలా గతంలో వ్యవహరించిన తీరులో కాకుండా ముందుగానే అంచనాలు రూపొందించి, ఆర్ధిక శాఖ అనుమతులు పొందితే సీజన్ మొదలయ్యేలోగా పనులు కూడా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కావున నియోజకవర్గాల వారీగా పనులకు సంబందించిన అంచనాలను ఆదివారం సాయంత్రం లోగా పంపాలని సిఈలను ఆదేశించారు. గడువులోగా అంచనాలను పంపని అధికారులు సోమవారం అమరావతి సచివాలయంకు వచ్చి అంచనాలు ఎందుకు పంపలేకపోయారో సంజాయిషీ ఇచ్చుకోవలసి ఉంటుందని తీవ్రంగా హెచ్చరించారు మంత్రి నిమ్మల రామానాయుడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అత్యవసర పనుల కింద నిధులు విడుదల చేసి, కాలవల్లో పూడిక తీత, తూడు, గుర్రపుడెక్క తొలగింపు వంటి పనులను చేయడం ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరందించగలిగామని తెలిపారు. గత 5ఏళ్ళ వైసిపి ప్రభుత్వ పాలనలో కనీస నిర్వహణ పనులు సైతం పట్టించుకోకపోవడంతో ఆయకట్టు చివరి ఎకరం వరకు నీరందక రైతులు ఇబ్బంది పడ్డారని, నేడు కూటమి ప్రభుత్వం ప్రతి ఎకరాకు సాగు నీరందించడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామని స్పష్టం చేశారు. కావున అధికారులు నిర్లక్ష్యం వదిలి గడువులోగా ఇరిగేషన్ పనులకు సంబందించిన అంచనాలు సమర్పించి, సీజన్ మొదలయ్యేలోగా, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# సూక్ష్మ సేద్యంలో అగ్రస్థానంలో ఏపీ

- రాష్ట్రంలో 1.26 లక్షల హెక్టార్ల పరిధిలో సూక్ష్మ సేద్యం
- రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపినందుకు అధికారులకు సీఎం చంద్రబాబు అభినందనలు



**అమరావతి,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించి, రికార్డు స్థాయిలో 1,26,057 హెక్టార్లను సూక్ష్మ సేద్యం పరిధిలోకి తీసుకువచ్చిన అధికారులను, సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఏపీ తర్వాత 1.05 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ సాగుతో గుజరాత్ రెండో స్థానంలో ఉందన్నారు. ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు చేసిన కృషిని కొనియాడారు. ఈ పథకాన్ని వినియోగించుకుంటున్న 1,08,143 మంది రైతులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆధునిక సాగు పద్ధతుల ద్వారా వారికి నాణ్యమైన దిగుబడి, అధిక లాభాలు రావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ముఖ్యంగా డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను అవలంభిస్తున్న రైతులకు నీటి పొదుపుతో పాటు సాగు ఖర్చు తగ్గి, ఆర్థికంగా నిలదొక్కుకుంటారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. టమాటా, ఆయిల్ పామ్, మిర్చి వంటి పంటల నుంచి పప్పు ధాన్యాల వరకు వైవిధ్యమైన పంటలు సాగు చేస్తున్న రైతాంగానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్టు అమలులో భాగంగా రూ. 1030 కోట్ల మేర సబ్సిడీని రైతులకు అందించామన్నారు. మైక్రో ఇరిగేషన్‌ను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ.. అర్హులైన ప్రతి రైతుకూ సకాలంలో సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాబోయే రోజుల్లో మరిన్ని వేల హెక్టార్లను సాగులోకి తెచ్చి, ఏపీని గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చడమే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

# ప్రైవేట్ స్కూల్స్ ఫీజుల దోపిడీ నుంచి విద్యార్థుల తల్లిదండ్రులను రక్షించాలి

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఒకేసారి 30 శాతం నుంచి 40 శాతం ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ఇందుకోసం అసెంబ్లీ ప్రత్యేక సెషన్ నిర్వహించి బిల్లు పాస్ చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని 12 వేల ప్రైవేట్ స్కూల్స్ లో 38 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని చెప్పారు. ఆయా విద్యార్థుల తల్లితండ్రులపై ప్రైవేట్ స్కూల్స్ అడ్డగోలుగా ఫీజుల భారం మోపుతున్నాయని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తేవటంలో విఫలమైందంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయనే ముఖ్యమంత్రిగా ఉండి ఫీజుల నియంత్రణ చట్టం ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అయినా ఇప్పటి వరకు ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువచ్చే ప్రయత్నమే చేయలేదన్నారు.

# బస్తీల ప్రజలే అసలైన నగర నిర్మాతలు

- మూసీ పరీవాహక ప్రజలకు జీవన భద్రత కల్పించాలి
- డీపీఆర్ లేకుండా ఇండ్లను కూల్చడం అక్రమం
- ఐక్యపోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచుతాం
- తెలంగాణ బస్తీ జేఏసీ ఛైర్మన్ గోసుల శ్రీనివాస్ యాదవ్




**హైదరాబాద్,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ ప్రభుత్వం డీపీఆర్ సిద్ధం చేయకుండానే మూసీ ఒడ్డున ఉన్న బస్తీల ఇండ్లను కూల్చడం అప్రజాస్వామికమని తెలంగాణ బస్తీ జేఏసీ ఛైర్మన్ గోసుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. చాదర్‌ఘాట్ పరిధిలోని కమలానగర్ బస్తీలో శుక్రవారం మూసీ తీరాన బస్తీ జనయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్తీల సమస్యలపై పెద్ద ఎత్తున చైతన్యం తీసుకురావడానికి 'మూసీ తీరాన బస్తీ జనయాత్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మూసీ పరీవాహకంలోని అన్ని బస్తీల్లో దశల వారీగా కార్యక్రమాన్ని చేపడుతూ ఇండ్లను కాపాడుకునేందుకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ అంటే కేవలం హైటెక్ భవనాలు మాత్రమే కాదని బస్తీల్లో నివసిస్తున్న కష్టజీవులే అసలైన నగర నిర్మాతలని అన్నారు. బస్తీల్లో నివసిస్తున్న ప్రజలకు కనీస జీవన వసతులు, నాణ్యమైన విద్య, పారిశుధ్యం, నివాస భద్రత కల్పించాలనే డిమాండ్ తో ఈ జనయాత్ర చేపట్టినట్లు తెలిపారు. బస్తీల ప్రజలు ఐక్యంగా ఉంటే తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ యాత్రలో బస్తీవసూలు. ప్రజాస్వామికవాదులు, మహిళలు, విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి ..** కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా మూసీ సుందరీకరణ ప్రాజెక్టును ఎలా చేపడతారని బస్తీ జేఏసీ ఛైర్మన్ గోసుల శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. మూసీ పరీవాహకంలో ఉన్న కాలనీలు, బస్తీల ప్రజలతో ముందుగా చర్చించి వారి అభిప్రాయాలు తీసుకుని ప్రాజెక్టు చేపట్టాలన్నారు. బాధిత ప్రజలకు ముందుగా నివాస భద్రత కల్పించిన తర్వాతనే కూల్చివేతలు, భూసేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటిదాకా డిటెయిల్డ్?? ప్రాజెక్టు రిపోర్టు బయటపెట్టకుండా ఇండ్లను కూల్చడం అప్రజాస్వామికమని అన్నారు. డీపీఆర్ బయటపెట్టి దాని ప్రకారమే ముందుకు వెళ్లాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వానికి మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై ఎలాంటి స్పష్టత లేకుండా పేద ప్రజల ఇండ్లను కూలుస్తూ వారిని రోడ్డున పడేస్తున్నదని ఆరోపించారు. బస్తీలకు ప్రభుత్వ ప్రతినిధులు వచ్చి వారితో చర్చించి వారి సమ్మతితోనే సుందరీకరణ పనులు చేయాలని అన్నారు. లేదంటే మూసీ పరీవాహకంలోని అన్ని బస్తీల ప్రజలంతా ఏకమై ప్రభుత్వంపై ఐక్యపోరాటం చేస్తామని హెచ్చరించారు.






## ఘనంగా కొండ పర్వ గ్రామ గుడ్ ఫ్రైడే వేడుకలు



**విస్సన్నపేట,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండపర్వ గ్రామంలో విచారణ కర్తలు ఫాదర్ వరకాల గాస్పార్ రాజు గుడ్ ఫ్రైడే సందర్భంగా దేవుని యొక్క శ్రమల గురించి శిలువ మార్గాన్ని ప్రారంభించారు. సంఘ కాపరి తిరువీధి ప్రభాకర్ ఆధ్వర్యంలో విశ్వాసులు సంఘస్తులు దీక్షపరులు సంఘ పెద్దలు దేవుని యొక్క శ్రమలు గురించి ప్రార్ధనలు చేశారు. గుడ్ ఫ్రైడే క్రీస్తును శిలువ వేయుట కల్వరి వద్ద ఆయన మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకునే క్రైస్తవ మత విశ్వాసులకి ప్రాథమికంగా ఒక సెలవు దినం ఈ సెలవు దినం పవిత్ర వారం సమయంలో పవిత్రమైన మూడు రోజులలో భాగంగా ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఆచరించబడుతుందని మీడియాకు తెలియజేశారు. తరచుగా పోసోవర్ పై యూదుల అభిప్రాయంతో సరిపోలుతుంది. దీనినే హోలీ ఫ్రైడే బ్లాక్ ఫ్రైడే లేదా గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలుస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది గ్రామంలోముఖ్య కూడళ్ళలో ప్రార్ధనలు జరిపారు .

## ఏసుక్రీస్తు మరణం మనకు రక్షణ



**తిరువూరు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** తిరువూరు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదరులందరికీ రక్షకుడు సృష్టికర్త ప్రేమా నాయుడు దయామయుడు మనందరి పాపాల నిమిత్తము అన్యాయపు తీర్పు పొంది మన అందరి కొరకు మన పాపపు భారము సిలువ రూపంలో మోసి తన యవ్వన ప్రాణము తన యవ్వన రక్తము తన యవ్వన శరీరాన్ని సిలువ మరణములో మన కొరకు అర్పించిన ప్రభువైన ఏసుక్రీస్తు నామములో మీ అందరికీ గుడ్ ఫ్రైడే శుభాభివందనాలు ఆయన సిలువ త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరం ఆయన చూపిన మార్గంలో నడుద్దాం పరలోక రాజ్యానికి వారసులుగా వెళదాము జయ కృష్ణ హాస్పిటల్ అధినేత ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు గారు ఎండి జనరల్ ఫిజీషియన్ తిరువూరు

## ఏసుక్రీస్తు ప్రాణత్యాగం మరువలేనిది



**తిరువూరు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** తిరువూరుప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదరులందరికీ రక్షకుడు సృష్టికర్త ప్రేమా నాయుడు దయామయుడు మనందరి పాపాల నిమిత్తము అన్యాయపు తీర్పు పొంది మన అందరి కొరకు మన పాపపు భారము సిలువ రూపంలో మోసి తన యవ్వన ప్రాణము తన యవ్వన రక్తము తన యవ్వన శరీరాన్ని సిలువ మరణములో మన కొరకు అర్పించిన ప్రభువైన ఏసుక్రీస్తు నామములో మీ అందరికీ గుడ్ ఫ్రైడే శుభాభివందనాలు ఆయన సిలువ త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరం ఆయన చూపిన మార్గంలో నడుద్దాం పరలోక రాజ్యానికి వారసులుగా వెళదాము రిపోర్టర్ గోపి apmpa జిల్లా ఉపాధ్యక్షుడు తిరువూరు

## 4 న దళిత క్రైస్తవుల రిజర్వేషన్ అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో చర్చాగోష్టి

**కాకినాడ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** దళిత క్రైస్తవుల రిజర్వేషన్ అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో ఏప్రిల్ 4 వ తేదీ సాయంత్రం 5 గం కు సుందర య్య భవన్ లో చర్చాగోష్టి నిర్వహిస్తున్నట్లు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. దళిత క్రైస్తవులకు ఎస్.సి. రిజర్వేషన్ వర్తించదని ఒక కేసు విషయంలో సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన నేపథ్యంలో రిజర్వేషన్ ప్రాతిపదిక సామాజికమా?, మతమా? రాజ్యాంగం లో ఏముంది ప్రజలంతా తెలుసు చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. కావున ఏప్రిల్ 4 వ తేదీ శనివారం సాయం త్రం 5 గం కు సుందరయ్య భవన్ లో జరిగే చర్చాగోష్టి లో పాల్గొనడా నికి అందరూ ఆహ్వానితులే అని వీరబాబు ఒక ప్రకటన లో తెలిపారు.

## 'అమరావతి చరిత్ర' ఆల్బమ్ ప్రదర్శన



**పోడూరు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** పరిచయం అవసరంలేని ప్రాపంచిక నామం,అమరేశ్వరుని పుణ్యక్షేత్రం గాను, శాతవాహనుల తొలి రాజధానిగా, గౌతమ బుద్ధుడు నడయాడిన పవిత్ర స్థలం, ఆంధ్రుల అజరామర కీర్తి ప్రతిష్టలకు నిదర్శనంగా నిలిచిన అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా చట్టబద్ధత కల్పించిన శుభ సందర్భంగా పోడూరు మండలం చింతలగరువు మం.ప.ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్ సంతోషం వ్యక్త పరిచారు.ఈ సందర్భంగా ఆయన పేపరు క్లిప్పింగ్స్ తో రూపొందించిన 'అమరావతి చరిత్ర ఆల్బమ్' ని శుక్రవారం విలేకరులకు ప్రదర్శించి చూపారు.

# డయాలసిస్ సెంటర్ భవన నిర్మాణంకు శంకుస్థాపన

● రామచంద్రపురం కిడ్నీ బాధితులకు తీరనున్న డయాలసిస్ కష్టాలు ● కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రామచంద్రపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆరు పడకల డయాలసిస్ సెంటర్ భవన నిర్మాణానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణానికి రూ.16 లక్షల కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి.ఎస్.ఆర్.) నిధులు ద్వారా నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని తెలిపారు. డయాలసిస్ వంటి అత్యవసర చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులను ఈ సెంటర్ తొలగిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆరోగ్య రంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అలాగే య-వనేత శ్రీ నారా లోకేష్ గారు, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారి సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతమవుతోందని అన్నారు. ఈ డయాలసిస్ సెంటర్ ద్వారా కిడ్నీ రోగులకు తక్కువ ఖర్చుతో, సులభంగా చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ టీడీపీ వైస్ ప్రెసిడెంట్ చందమామ వాసు, టీడీపీ పట్టణ కార్యదర్శి కవల నానాజీ, టీడీపీ నాయకులు కంచుమర్తి బాబురావు, జనసేన నాయకులు గొల్లపల్లి కృష్ణ ,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ , జాస్తి చక్రవర్తి విజయలక్ష్మి ,స్థానిక , ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్ పట్ల ఎంపీ సానా కార్యాలయంలో సంబరాలు



**కాకినాడ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతికి చట్టబద్ధమైన గుర్తింపు లభించడమే కాకుండా, పార్లమెంట్ సాక్షిగా ఆమోద ముద్ర పడటం రాష్ట్ర అభివృద్ధిలో ఒక కీలక మలుపుగా వక్తలు అభివర్ణిస్తున్నారు. ఈ శుభపరిణామాన్ని పురస్కరించుకుని శు క్రవారం కాకినాడలోని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇన్చార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి ఆధ్వర్యంలో కూటమి నేతలు భారీ ఎత్తున వేడుకలు నిర్వహించారు. అమరావతిని ఏకైక రాజధానిగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిన ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తూ తమ కృతజ్ఞతలు చాటుకున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, సీనియర్ నాయకులు డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు, వివై దాసు, ఏటుకూరి నాగమణి ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, అమరావతికి లభించిన ఈ చట్టబద్ధతతో రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని, తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గత కొన్ని ఏళ్లుగా నెలకొన్న అనిశ్చితి తొలగిపోవడంతో ఏపీ అభివృద్ధి ఇక పరుగులు తీస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంకంరెడ్డి రాము నాయుడు, అప్పికొండ వివి నరసింహస్వామి, జున్నూరి బాబ్జి, కామాడి దశరథ్, గింజల శ్రీనివాసరావు, ఆనంద్ న్యూటన్, పబ్బినీడి అజయ్ కుమార్, పుల్ల మురళి, బర్ల శ్రీనివాస్, బీజేపీ నాయకులు కర్రి సత్యనారాయణ రాజు, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, ఐ టీడీపీ నాయకులు పాలిక సతీష్, పెద్ద సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు తక్షణమే రక్షణ చట్టం అమలు చేయాలి...బిసివై పార్టీ నేతలు



**అమలాపురం,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** బిసిలకు తక్షణమే నేటి ప్రభుత్వం రక్షణ చట్టం అమలు చేయాలని బిసివై పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్టా వీరబాబు గౌడ డిమాండు చేసారు. శు క్రవారం అమలాపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విజయ-ంవాడలో భారీ సమావేశం నిర్వహించడం జరిగిందని, ఆ సమావేశంలో 5 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందనన్నారు. బిసి రక్షణ చట్టం అమలు, రాజధాని ప్రాంతంలో బిసిలకు 1000ఎకరాల కేటాయింపు,బిసి కులాల అన్ని కార్పొరేషన్లకు నిధులు, సమగ్ర కుల గణన, విద్యా-ఉద్యోగ- స్థానిక సంస్థలు- చట్ట సభలలో 44 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రభుత్వం ఏప్రిల్ 10 నాటికి స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ఏప్రిల్ 11న విజయవాడలో బిసివై పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారదీక్ష చేయడం జరుగుతుందని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసారు. బిసి నాయకులు మట్టపర్తి సూర్య చంద్రరావు దాడులకు గురై బానిసలుగా బిసి కులస్తులు అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నారని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగానే బీసీ రక్షణ చట్టం తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. సమావేశంలో బీసీవై పార్టీ నాయకులు సంసాని రామకృష్ణ, కాండ్రేగుల నరసింహం, దొమ్మేటి వెంకటరావు, దూనబోయిన పల్లంరాజు, బొక్కా సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బహుళ అంతస్తుల నిర్మాణం

● ఫైరింజన్ రాలేని దుస్థితి ● చోద్యం చూస్తున్న మున్సిపల్ యంత్రాంగం



**కాకినాడ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** నగరంలో అత్యంత రద్దీప్రాంతమైన నాగమల్లితోట జంక్షన్లో పెట్రోలు బంకు వెనుక, ఓ కార్పొరేట్ ఆసుపత్రి చెంతనే బహుళ అంతస్తుల నిర్మాణం కొద్దికాలం క్రితం ప్రారంభించారు. అయితే ఈ భవన నిర్మాణ సమయంలో ఇక్కడ స్థానికులు తిరిగే రోడ్డును సైతం మూసేస్తూ తమ నిర్మాణ పనులు సాగిస్తున్నారు. విషయానికొస్తే స్థానిక నాగమల్లితోట రోడ్డు నెం.5లో వున్న న్యూరోస్టార్ ఆసుపత్రి పక్కనే ఉన్న స్థలంలో ఓ డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్మిస్తున్నారు. ఈ ఐదు అంతస్తుల భవనానికి ఎటువంటి ఫైర్ సేఫ్టీ నిబంధనలు లేవని తెలుస్తోంది. దీనిపై ఒకరు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే ఈ భవనానికి అన్ని నిబంధనలున్నాయని సచివాలయ సిబ్బంది చెప్పడం కొసమెరుపు. అయితే ఈ భవనాన్ని పరిశీలిస్తే ఏదైనా జరగరాని అగ్నిప్రమాదం జరిగితే కనీసం ఫైరింజన్ తిరగలేని స్థలం ఇక్కడ దర్శనమిస్తోంది. అయితే బీపీఎస్ కోసం దరఖాస్తు చేస్తారని చెబుతున్నట్టు తెలిసింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలువురు బడాబాబులు తమకున్న పలుకుబడితో నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు సాగిస్తూ మున్సిపల్ అధికారులతో బేరసారాలు సాగిస్తున్నట్టు సమాచారం. ప్రజల ఆరోగ్య పరీక్షల నిమిత్తం నిర్మించే ఈ బహుళ అంతస్తుల భవనం పూర్తయితే, పరీక్షల నిమిత్తం ప్రజలు ఎక్కువగా వచ్చిన సమయంలో ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? ఇకనైనా ఈ వ్యవహారంపై నూతన కలెక్టర్ స్పందించి అక్రమ కట్టడాల వ్యవహారంపై కఠినచర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నందిగామలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

● అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదంతో కూటమి నేతల సంబరాలు



**నందిగామ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడంతో నియోజకవర్గంలో కూటమి నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం వద్ద భారీగా బాణస ంచా పేల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు. అనం తరం గాంధీ సెంటర్ వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ అమరావతి కోసం సంవత్సరాలుగా పోరాటం చేసిన రాజధాని రైతులు, మహిళల త్యాగాలు వృథా కాలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ కి మరియు ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పార్లమెంట్ సభ్యులకు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పట్టుదలతో అమరావతి అభివృద్ధి వేగంగా కొన సాగుతోందని, త్వరలోనే ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి అవ తరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందోత్సాహాలతో ఈ విజయాన్ని జరుపుకున్నారు.

## పాపుల కొరకై యేసు సిలువపై మరణించాడు



**మైలవరం,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** సర్వ మానవాళి రక్షణ కోసం మహా పరిశుద్ధుడైన ఏసుక్రీస్తు ఎటువంటి తప్పు చేయకుండానే నిందారోపణలతో సిలువ మరణం పొందారని ఆర్ సి యం విచారణ గురువు పేర్కొన్నారు.మైలవరం పట్టణం శాంతినగర్ లోని ఆర్ సి యం చర్చి లో గుడ్ ఫ్రైడేను శుక్రవారం ఘనంగా జరిపారు.సిలువపై ఏసుక్రీస్తు పలికిన ఏడు మాటలను అతిథి గురువు రెవ.ఫాదర్ జోజిరెడ్డి వివరించారు.గుడ్ ఫ్రైడేని పురస్కరిం చుకుని మైలవరం విచారణ పరిధిలోని 16 సంఘాల విశ్వాసులు వందలాది మందితో మైలవరం పురవీదుల్లో పాదయాత్రతో కూడి 20 అడుగుల సిలువను మోస్తూ స్థానిక వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.ఏసుక్రీస్తు 2026 సంవత్సరాల కిందట కపాలకొండ మీద భారమైన సిలువ మ్రానును మోసిన విధానాన్ని, 14 స్థలాల ఘట్టాలను ధ్యానిస్తూ, సిలువ పాటలను విశ్వాసులు ఆలపిస్తూ ముందుకు సాగారు. సిలువ మరణం ద్వారా సర్వ మానవాళికి క్షమాపణ, త్యాగం, శత్రువులను ప్రేమించడం, ద్వేషాన్ని వీడి సేవ చేయడం, పుణ్యమార్గంలో జీవించడం ఏసుక్రీస్తు నేర్పించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ కాన్వెంట్ సిస్టర్స్ అర్పిత మేరీ, ఉష, ఉపదేశకులు, సంఘపెద్దలు, మరియదళ సభ్యులు, మదర్ థెరిస్సా యూత్ సభ్యులు, దీక్షాపరులు, 16 సంఘాల విశ్వాసులు పాల్గొన్నారు.అనంతరం అన్నదానం చేశారు.

## ఘనంగా హనుమాన్ చాలీసా



**విస్సన్నపేట,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ సిద్ధార్థ కాజా శ్రీనివాస్ గృహప్రవేశ కార్యక్రమ సంబరాలలో భాగంగా హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి పెద్దలు



**విస్సన్నపేట,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని శ్రీ పుట్రేల మారెమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ చైర్మన్ టి శ్రీనివాసరావు, పుట్రెల గ్రామ పార్టీ అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావులు అమ్మవారి తిరుణాల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిడికాయ ఎగుమతి వ్యాపారవేత్త రాయల కిట్టు అన్నదాన కార్యక్రమంలో తన వంతు వితరణ అందించానని చెప్పారు. ఈ కార్యక్రమాలలో ఎన్ఆర్ఐ గిరిబాబు, మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, కలగర గ్రామ టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, జివిఆర్, కొర్లమండ టిడిపి సీనియర్ నాయకులు కే రాజా, జివిఆర్, వంశీ ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ మిల్క్ యూనియన్ వారిచే గోల్డ్ కాయిన్ బహూకరణ



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** వీరవల్లి పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం కృష్ణ మిల్క్ యూనియన్ వారి చే వీర్ల నాగ శ్రీనివాసరావు కుమారుడు సాయిరాం వివాహం సందర్భంగా 20వేల రూపాయలు విలువ చేసి గోల్డ్ కాయిన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ సిల్లింగ్ సెంటర్ మేనేజర్ మాగంటి హరిబాబు, వీరవల్లి పాల సొసైటీ అధ్యక్షులు కసుకుర్తి నిరంజన రావు, పాలకవర్గ సభ్యులు కోడే బోయిన విజయ గంగాధరరావు, బాబి, లంక వెంకటేశ్వరరావు, గూడవల్లి శ్రీనివాసరావు, సూపర్వైజర్ ఏ గోపాలరావు, సొసైటీ కార్యదర్శి చలమూరి రామచంద్రరావు, టెస్టర్ అమృతపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సన్మానించిన జై భీమ్ యూత్



**విస్సన్నపేట,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాత కుంట్ల జై భీమ్ యూత్ గ్రామ సర్పంచ్ మేడ మల్లయ్యను పట్టు శాలువా పూలదండలతో సన్మానించారు. తాత కుంట్ల గ్రామానికి ఉప సర్పంచ్ గా ఇన్చార్జి సర్పంచిగా సేవలు అందించేందుకు అవకాశం ఇచ్చిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నారని పేరు పేరున అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని మల్లయ్య అన్నారు.

## వీరవల్లి గ్రామం లో రాజధాని సంబరాలు



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో అమరావతిని రాజధానిగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో కూటమి పార్టీల నాయకులు సంబరాలు చేసుకున్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ దీపాలు వెలిగించి వారి ఆనందాన్ని తెలియజేశారు

# పారిశ్రామిక క్షేత్రంలో ఈఎస్ఐ సెగ!!

■ సోషల్ మీడియాలో పోటెత్తుతున్న డిమాండ్ల సునామీ ■ ప్రమాదం జరిగితే ప్రాణాలు గాల్లోనే తక్షణ వైద్యం కరువు... ■ కోల్పోతున్న గోల్డెన్ అవర్ ఛాన్స్ ■ రాజకీయ చదరంగంలో నలుగుతున్న ఆసుపత్రి నిర్మాణం ■ 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కోసం డిమాండ్



సోషల్ మీడియాలో 'ESI' సునామీ: కార్మికుడి ఆర్తనాదం!

**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**పారిశ్రామిక హబ్‌గా పేరొందిన రామగుండంలో వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని వెంటనే నిర్మించాలని కార్మిక లోకం గళమెత్తుతోంది. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికగా ఈ డిమాండ్ ఒక 'సునామీ'లా మారుతోంది. వేలాది మంది కార్మికులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు 'హ్యాష్‌ట్యాగ్'లతో తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు.

**కార్మికుల ఆవేదన ప్రాణాలకు భద్రత ఎక్కడ?**రామగుండం పరిసర ప్రాంతాల్లో ఉన్న ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్.సి.ఎల్., సింగరేణి వంటి భారీ పరిశ్రమలతో పాటు పదుల సంఖ్యలో చిన్న తరహా పరిశ్రమల్లో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు.



తక్షణ వైద్యం కరువు కర్మాగారాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు లేదా కార్మికులు అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైనప్పుడు, మెరుగైన వైద్యం కోసం వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీంనగర్ లేదా హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తోంది.గోల్డెన్ అవర్ కోల్పోవడం సకాలంలో వైద్యం అందక మార్గమధ్యలోనే కార్మికులు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. 100 పడకల ఆసుపత్రి ఉంటే, తక్షణమే అత్యవసర సేవలు అందించి ప్రాణాలను కాపాడవచ్చని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**రాజకీయ చదరంగంలో నలుగుతున్న ఆసుపత్రి నిర్మాణం**కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతానికి ఈఎస్ఐ ఆసుపత్రిని మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై మేధావులు విమర్శలు గుప్పిస్తున్నారు."కేంద్రం నిధులు సిద్ధంగా ఉంచినా, రాష్ట్ర ప్రభుత్వం స్థల కేటాయింపులో జాప్యం చేయడం వల్ల ప్రాజెక్టు ముందుకు సాగడం లేదు అని ఆరోపణలు వస్తున్నాయి. ఇది కార్మికుల ప్రాణాలతో ఆడుకోవడమే.

**ప్రాంతీయ మేధావుల విశ్లేషణ**

**సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న డిమాండ్లు** ఎక్స్, ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపుల్లో #BuildRamagundamESI వంటి ట్యాగ్‌లు వైరల్ అవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి స్థలాన్ని కేటాయించాలని, యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు ప్రారంభించాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రధాన డిమాండ్లు ప్రయోజనాలు**

100 పడకల సామర్థ్యం ఎక్కువ మంది రోగులకు ఒకేసారి చికిత్స ట్రామా కేర్ సెంటర్ పారిశ్రామిక ప్రమాద బాధితులకు తక్షణ సాయం నిష్ణాతులైన వైద్యులు కార్మికులకు స్పెషలిస్ట్ వైద్యం అందుబాటు

ఓట్ల వేటలో కార్మికులను వాడుకునే రాజకీయ పార్టీలు, వారి ప్రాణాల రక్షణ విషయంలో కూడా అంతే బాధ్యతగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తక్షణమే స్థల సేకరణ పూర్తి చేసి, కేంద్రంతో సమన్వయం చేసుకుని ఆసుపత్రి నిర్మాణానికి పునాది వేయాలని పారిశ్రామిక ప్రాంత వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# మనస్సుతో చూడు!!



కనురెప్పల చాటున కదిలే కలలు కాదు,
గుండె లోతుల్లో నిదిరించు సత్యం చూడు.
రంగుల హంగుల ఈ మాయా జగతిని,
కళ్ళతో కాదు... మనస్సుతో చూడు!!
బాహ్య రూపం ఒక నీటి బుడగ వంటిది,
లోపలి భావం నిత్యం వెలిగే జ్యోతి వంటిది.
మనిషి నవ్వు వెనుక దాగున్న విషాదాన్ని,
కన్నీటి పొరల వెనుక ఉన్న ఆశను చూడు!!
మట్టిలో దాగున్న విత్తు ప్రాణాన్ని చూడు,
మోడువారిన చెట్టున చిగురించే ఆశను చూడు.
భాషకు అందని మూగ జీవుల బాధను,
ప్రకృతి వినిపించే నిశ్శబ్ద సంగీతాన్ని చూడు!!
లోకం అంటే కేవలం దృశ్యం కాదు,
అది అనుభూతుల అక్షయ పాత్ర అని తెలుసుకో.
స్వార్థపు పొరలను తొలగించి చూసినప్పుడు,
ప్రతి మనిషిలోనూ ఒక దైవం కనిపిస్తుంది!!
పగలు, ప్రతీకారాలు దృష్టిని మసకబరిస్తే,
ప్రేమ, కరుణతో నీ అంతర నేత్రాన్ని తెరువు.
అప్పుడే ఈ విశాల సృష్టి అసలు రంగు,
నీ మనసు పలకపై స్పష్టంగా ముద్రించబడుతుంది!!
ద్వేషం వదిలి స్నేహంతో లోకాన్ని పరికించు,
నిజమైన మనిషిగా జీవించే మార్గం వెతుకు.
కళ్ళతో చూస్తే రూపం మాత్రమే కనిపిస్తుంది,
మనస్సుతో చూస్తేనే విశ్వం నీకు అర్థమవుతుంది!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని

# ఎన్‌టీపీసీ సౌత్ రీజియన్ నూతన బాస్!!

■ అదనపు బాధ్యతలు చేపట్టిన అజయ్ శర్మ
■ మూడు దశాబ్దాల అనుభవం ఉన్న ఆఫీసర్
■ మెకానికల్ ఇంజనీరింగ్ నుండి ప్రాజెక్ట్ లీడర్‌షిప్ వరకు



**పెద్దవల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్‌టీపీసీ దక్షిణ ప్రాంతీయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అజయ్ శర్మ అదనపు బాధ్యతలు స్వీకరించారు. 1989లో ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, మెకానికల్ ఇంజనీరింగ్, ఫైనాన్స్‌లో ఎంబీఏ పూర్తి చేసి మూడు దశాబ్దాలకు పైగా విశేష అనుభవం గడించారు. దాద్రి, కహల్‌గావ్ వంటి ప్రధాన విద్యుత్ కేంద్రాల్లో కీలక పదవులను నిర్వహించిన ఆయన, ప్రస్తుతం ఇంజనీరింగ్, క్వాలిటీ, ఇన్‌స్పెక్షన్ విభాగం ఈడీగా ఉంటూనే ఈ కొత్త బాధ్యతలను చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన తెలంగాణ ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ను కలిసి, బాయిలర్ ట్యూబ్ వైఫల్యాలు, ఇతర సాంకేతిక అంశాలపై పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్ర అదనపు డీజీపీ దేవేంద్ర సింగ్ చౌహాన్ ను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. తన అపారమైన సాంకేతిక పరిజ్ఞానం, నాయకత్వ పటిమతో దక్షిణ ప్రాంతంలో ఎన్‌టీపీసీ కార్యకలాపాలను బలోపేతం చేయనున్నారు. ఎన్‌టీపీసీ కార్యకలాపాల నిర్వహణలో ఆయన రాక కొత్త జవజీవాలను నింపుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సంస్థ అభివృద్ధిలో, వాటాదారులతో సమన్వయం సాధించడంలో ఆయన నియామకం కీలకమని భావిస్తున్నారు. ఈ పదవీ బాధ్యతలతో దక్షిణ భారతదేశంలో విద్యుత్ ప్రాజెక్టుల పురోగతి మరింత వేగవంతం కానుంది. కొత్త నాయకత్వంలో ఎన్‌టీపీసీ దక్షిణ ప్రాంత విభాగం మరిన్ని మైలురాళ్లను అధిగమించే దిశగా అడుగులు వేస్తోంది.

# నాలాల కబ్జాదారులకు మేయర్ షాక్!!

♦ఐబి కాలనీలో అక్రమ కట్టడం కూల్చివేత ♦బఫర్ జోన్ ఆక్రమిస్తే బుల్డోజర్లదే రాజ్యం ♦మేయర్ మహంకాళి స్వామి హెచ్చరిక ♦చెత్త కాలువలో వేయకండి.. దండం పెట్టి వేడుకుంటున్నా





**పెద్దవల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగరంలో నాలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదని మేయర్ మహంకాళి స్వామి హెచ్చరిస్తూ, శుక్రవారం 35వ డివిజన్ ఐబి కాలనీలో కాలువ కల్వర్టు పక్కన ఉన్న అక్రమ కట్టడాన్ని జెసిబి యంత్రంతో కూల్చివేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలాలలో నిరంతర పూడిక తీత పనుల కోసం బఫర్ జోన్ అవసరమని, ఆక్రమణలు చేస్తే కూల్చివేత తప్పదని స్పష్టం చేస్తూ, అక్కడ సానిటేషన్ వాహనాల రాకపోకల కోసం సిసి రోడ్డు నిర్మిస్తామని వెల్లడించారు. గతంలో టెండర్ల పేరుతో లక్షల రూపాయలు వృథా చేసేవారని, ప్రస్తుతం మున్సిపల్ సిబ్బంది, యంత్రాలతోనే ఆర్థిక భారం లేకుండా పనులు చేయిస్తున్నామని పేర్కొన్న మేయర్, ప్రజలు కాలువల్లో చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. కాలువల్లో చెత్త వల్ల మురుగు నీరు నిలిచి దోమలు, దుర్వాసనతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, కార్పొరేటర్లు జంగపెల్లి రమాదేవి, కంకణాల మౌనిక, వడ్లూరి రవి, దాసరి సాంబమూర్తి తదితరులతో కలిసి స్వయంగా శ్రమదానంలో పాల్గొని పిచ్చి మొక్కలను తొలగించారు. ఐబి కాలనీ ప్రవేశంలో పేరుకుపోయిన శిథిలాలను తొలగించాలని, నీటి సరఫరా వాల్వ్ గుంతలపై మూతలు ఏర్పాటు చేయాలని, అలాగే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న చెత్తను శుభ్రం చేసి అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని అధికారులను ఆదేశించారు. మెడికల్ కళాశాల రోడ్డులో చైన్ జెసిబి ద్వారా జరుగుతున్న పూడిక తీత పనులను పర్యవేక్షించి, పని పూర్తయ్యే వరకు కొనసాగించాలని సూచించగా, ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డి.ఇ. షాభాజ్, ఎ.ఇ. మీర్, టిపిఎస్ నవీన్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దక్షిణ ప్రాంత క్రీడల విజేత ఎన్టీపీసీ రామగుండం!!

● టీమ్ వర్క్, ఫిట్‌నెస్‌కు నిదర్శనం స్పోర్ట్స్ మీట్ ● శారీరక ధృడత్వమే లక్ష్యం
● సాంస్కృతిక వేడుకలతో ముగింపు






**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడిన దక్షిణ ప్రాంత క్రీడల పోటీలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా చందన్ కుమార్ సమంత విచ్చేసి, క్రీడల ప్రాముఖ్యతను, ఉద్యోగుల మధ్య ఉండాల్సిన సమన్వయాన్ని కొనియాడారు. ఈ బహుళ క్రీడా ఈవెంట్‌లో దక్షిణ ప్రాంత ప్రధాన కార్యాలయం, సింహాద్రి, వల్లూర్, కూడ్గి, రామగుండం, తెలంగాణ స్టేషన్ల నుండి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ముఖ్యంగా పురుషుల విభాగంలో వాలీబాల్, ఈత పోటీలు, మహిళల విభాగంలో బాస్కెట్‌బాల్, ఈత పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. క్రీడలు కేవలం శారీరక ధృఢత్వాన్ని మాత్రమే కాకుండా, క్రమశిక్షణను, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా అతిథులు పేర్కొన్నారు. వివిధ విభాగాల్లో గెలుపొందిన విజేతలకు, రన్నరప్‌లకు ముఖ్య అతిథి చేతుల మీదుగా ట్రోఫీలు, పతకాలు అలాగే ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ పోటీల నిర్వహణలో కృషి చేసిన నిర్వాహకులను, క్రీడాకారులను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. దక్షిణ భారతంలోని వివిధ ఎన్టీపీసీ ప్రాజెక్టుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరచడానికి ఇటువంటి క్రీడా కూటములు ఎంతగానో దోహదపడతాయి. ముగింపు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చివరగా వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది, ఇది పాల్గొన్న ప్రతి ఒక్కరిలో ఒక తీపి జ్ఞాపకంగా మిగిలిపోయింది. ఈ పోటీలు ఉద్యోగుల పని ఒత్తిడిని తగ్గించి వారిలో నూతనోత్సాహాన్ని నింపాయని పలువురు అభిప్రాయపడ్డారు. రామగుండం గడ్డపై క్రీడాకారులు ప్రదర్శించిన క్రీడా స్ఫూర్తి అందరికీ ఆదర్శంగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షిస్తూ, విజయవంతంగా ముగిసింది.

# జీసస్ మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే.

## .సీనియర్ బిఆర్ఎస్ నాయకులు నర్సింహాలు.



**కూకట్ వల్లి, ఏప్రిల్ 3(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు టి నర్సింలు మాట్లాడుతూ జగతికి శాంతి సందేశమిస్తూ క్రీస్తు కల్వరిగిరిపై శిలువనెక్కిన రోజు గుడ్ ఫ్రైడే పాపభూయిష్టమైన నరుడి దుష్ప్రవర్తన త్యాగపూరితం, ప్రేమ పూరితం కావాలని, శాంతియుత సమాసజం కోసం, మానవాళి పట్ల ప్రేమ. నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం జీసస్ జీవితం. జీసస్ సన్మార్గ జీవితాన్ని మానవజాతికి తెలియజేయడం కోసం తన రక్తాన్ని చిందించిన యేసు జీవితం ఆదర్శంగా తీసుకోని ప్రేమతో జీవిద్దాం.ఏసు త్యాగానికి అదే సార్థకత గుడ్ ఫ్రైడే ఆంతర్యం ఇదేప్రతి ఇల్లు, ప్రతి హృదయం ఆనందంతో నిండాలని ఆ భంగవంతుని కరుణా కటాక్షములు మీపై కురవాలని ఆశిస్తూ క్రైస్తవ సోదర సోదరీమణులందరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలన్నారు.



# ఘనంగా ఐలయ్య యాదవ్ జన్మదిన వేడుకలు.

**కూకట్ పల్లి,ఏప్రిల్ 3(వార్తాప్రభ):**మూసాపేట్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు ఐలయ్య యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మూసాపేట్ ఎల్లమ్మ ఆలయం ప్రాంగణంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఐలయ్య యాదవ్ ని శాలువాతో సన్మానించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఐలయ్య యాదవ్ బిజెపి తత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం మరింత మంది కార్యకర్తలకు ప్రేరణ. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న శ్రద్ధ ప్రశంసనీయం. భవిష్యత్తులోనూ ఆయన్ను దేవుడు మంచి ఆరోగ్యం ప్రసాదించి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని రాజేశ్వర రావు తెలియజేశారు

# శిల్పారామములో అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 3 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఒడిస్సి, కథక్ నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ధారోహర్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నీలాంజన చౌదరి నేతృత్వంలో ఒడిస్సి నృత్య ప్రదర్శనలు జరిగాయి. ఇందులో శాంతాకారం,నమామి, దళి, స్థాయీ,జనసమోహిని పల్లవి వంటి అంశాలను తనుశ్రీ, రియా నూతన,పావని,దేబశ్రీ తదితరులు ప్రదర్శించి మెప్పించారు. అదేవిధంగా కథక్ నృత్య ప్రదర్శనలో గురువందనా,అభినయ,తరణ అంశాలను నీతి, నవ్య, సనా,డెబ్రాని, రుద్రాణి,ఖుష్బూ, ఇందిరా, పూజిత తదితర కళాకారులు సమర్థంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గురు సంజయ్ కుమార్ జోషి,ప్రీతీ మహాపాత్ర,శ్రావ్య మానస ముఖ్య అతిథులుగా హాజరై కళాకారులను అభినందించారు.



# జవహర్ నగర్‌లో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

## నివాళులర్పించిన సిపిఐ నాయకులు.




**జవహర్ నగర్ ఏప్రిల్ 03: (వార్తా ప్రభ)**తెలంగాణ మట్టి పుత్రుడు, వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రాణాలర్పించిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకుని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో సిపిఐ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోట పెల్లి శంకర్,ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు శంకర్ ఆయన త్యాగాలను స్మరించుకుంటూ, కొమురయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని శంకర్ పిలుపునిచ్చారు. సిపిఐ స్థానిక కార్యాలయం వద్ద ప్రధాన కూడళ్లలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ, నిజాం గడీల అహంకారాన్ని ఎదిరించి, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటంలో కొమురయ్య చూపిన ధైర్యం చిరస్మరణీయమని కొనియాడారు. ఆశయ సాధన:1946 జూలై 4న కడివెండి గ్రామంలో దొరల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో ఆయన బలిదానం తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి అని వారు పేర్కొన్నారు. నేటి తరం ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లె పూల శ్రీకాంత్ యాదవ్, మహనీయులు ఉత్సాహ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్,పర్శరాము,నర్సింహా గౌడ్, నర్సింహా,సిపిఐ నగర కార్యదర్శులు, నేతలు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. జై కొమురయ్య.. జోహార్ దొడ్డి కొమురయ్య అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది.ందొడ్డి కొమురయ్య కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితమైన నాయకుడు కాదు.. ఆయన అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక" అని సిపిఐ నాయకులు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

# ఎడిటోరియల్

## బెంగాల్ లో అమిత్ షా గర్జన.. మమత సర్కారు సవాల్

బెంగాల్ లో అమిత్ షా గర్జన.. మమత సర్కారు సవాల్ పశ్చిమ బెంగాల్ ఎన్నికల రణరంగం ఆసక్తికరంగా మారుతోంది. అధికార టీఎంసీ, ప్రతిపక్షం బీజేపీ మధ్య పోటీ తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. బెంగాల్ గద్దెపై పదేళ్ల నుంచి కన్నేసిన బీజేపీ ఈ సారి ఎట్టి పరిస్థితుల్లో విజయం సాధించాలనే పట్టుదల ప్రదర్శిస్తోంది. నామినేషన్ల కార్యక్రమం నుంచి ఎన్నికల వరకు బీజేపీ అగ్రనేతలు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమానికి హోంమంత్రి అమిత్ షా స్వయంగా హాజరయ్యారు. ఈ సారి సువేందును బెంగాల్ ముఖ్యమంత్రిగా చేస్తానని, అంతవరకు తాను బెంగాల్ లోనే ఉంటానని అమిత్ షా ప్రకటించారు. 15 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్న మమతా బెనర్జీని గద్దె దించుతామని అమిత్ షా ప్రకటించడం హాట్ టాపిక్ గా మారింది. తాను 15 రోజులు బెంగాల్ లోనే ఉంటానని, సువేందు అధికారికి మద్దతుగా ప్రచారం చేస్తానని అమిత్ షా ప్రకటించారు. గత ఎన్నికల్లో మమతను ఎమ్మెల్యేగా ఓడించిన సువేందు ఈ సారి కూడా నందిగ్రాం నుంచి పోటీ చేస్తున్నారు. గురువారం భారీ ర్యాలీ చేసిన అనంతరం అమిత్ షా సమక్షంలో సువేందు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమం అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి అమిత్ షా మాట్లాడారు. సువేందు అధికారి నామినేషన్ కోసమే తాను ప్రత్యేకంగా బెంగాల్ వచ్చానని అమిత్ షా వెల్లడించారు. సువేందు విజయం బెంగాల్ మార్పునకు పునాది వేస్తుందన్నారు. గత సారి నందిగ్రామ్ లో ఓడిన మమతా బెనర్జీ ఈ సారి భవానీపూర్ తోపాటు యావత్ బెంగాల్ లో ఓడిపోతారని అమిత్ షా జోస్యం చెప్పారు. బెంగాల్ లో మమత పతనానికి ఈ రోజు నాంది పలుకుతున్నట్లు అమిత్ షా అన్నారు. ఈ సారి సువేందును భారీ మెజార్టీతో గెలిపించి బెంగాల్ చరిత్రను పునరావృతం చేసి మమతా బెనర్జీని గద్దె దించాలని పిలుపునిచ్చారు. తాను బెంగాల్ మొత్తం పర్యటించానని, వెళ్లిన ప్రతి చోటా ఒకే స్వరం వినిపిస్తోందని చెప్పారు. మమతా బెనర్జీకి వీడ్కోలు పలకండి. ప్రభుత్వానికి వీడ్కోలు పలకండి, మమతా బెనర్జీకి గుడ్ బై చెప్పండి అంటూ ఒకే నినాదం మార్మోగుతోందని కేంద్ర మంత్రి చెప్పుకొచ్చారు. టీఎంసీ పాలనలో దోపిడీ, గుండాయిజంతో బెంగాల్ ప్రజలు పూర్తిగా విసిగిపోయారని వ్యాఖ్యానించారు. తరచుగా జరుగుతున్న బాంబు పేలుళ్లు, నిరుద్యోగంతో యవత ఎదుర్కొంటున్న ఇబ్బందులు టీఎంసీ పాలనలో అధ్వాన స్థితికి అద్దం పడుతున్నాయన్నారు. చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తున్న మమత సర్కారు రాష్ట్ర జనాభా స్వరూపాన్ని మార్చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని, అభివృద్ధిని తీసుకువస్తామని, బెంగాల్ వైభవాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.

## పదవీ విరమణ అయినా ప్రజాసేవలో కొనసాగాలి

### – దేవరపల్లి విక్టర్ బాబు



**గన్నవరం, ఏప్రిల్ 3 ( వార్త ప్రభ ప్రతినిధి ):**గన్నవరం సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ ప్రజాసేవకు విరమణ లేదు అని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి విక్టర్ బాబు తెలిపారు.నేడు రాష్ట్ర వ్యాప్తంగా పదవి విరమణ సందర్భంగా గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావును సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విక్టర్ బాబు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ప్రజలకు సేవ చేసి నేడు విరమణ పొందుతున్నా సందర్భంగా అభినందనలు తెలిపారు.సర్పంచ్‌గా పదవీ విరమణ చేశామని నిరుత్సాహపడకుండా నిరంతరం ప్రజా సేవ చేసేందుకు సిద్ధంగా ఉంటూ అదే సమయంలో జాతి ఉన్నతికి కూడా తోడ్పాటునందించాలి అని అన్నారు.అనంతరం బేడా బుడగ జంగం నాయకులు వనం నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్పంచ్ గా నేరుగా ప్రజలకు సేవలు అందించే అవకాశం పొందినందుకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జీ యేసుబాబు,జిల్లా నాయకులు కె. వెంకటేశ్వర రావు, ఎం. ఈ. ఎఫ్ నాయకులు బోకినాల కోటేశ్వరరావు, డి.జయరాజు,న్యాయవాది టి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరావతి రాజధాని వేడుకలు...



**గుడ్లవల్లేరు: ఏప్రిల్ 3 ( వార్త ప్రభ ప్రతినిధి )**మండలంలోని వివిధ గ్రామాల్లో అమరావతి రాజధాని వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడ్లవల్లేరు, పెంజెంద్ర గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి బిల్లును కేంద్ర ప్రభుత్వం అధికారంగా ప్రకటించడంతో ఈ వేడుకలు నిర్వహించారు. అమరావతి రాజధానిగా ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఎనలేని కషి చేశారని ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్ కొనియాడారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, డెప్యూటీ ఎంపీడీఓ వి.ఎలీషారావు అమరావతి రాజధాని సంబరాలను చేపట్టారు.

## అమరావతి ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా పార్లమెంట్ ఆమోదించడం శుభ పరిణామం

### ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో దీపాలు వెలిగించి సంబరాలు




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీ వీర మహిళలు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదేశాలు మేరకు జిల్లా కార్యాలయంలో నేడు రాత్రివేళ అమరావతి ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా పార్లమెంట్ ఆమోదించడం శుభ పరిణామం అని జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఆవరణంలో దీపాలు వెలిగించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మైలవరం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ నవ్యశ్రీ, కృష్ణ పెన్న రీజియన్ కోఆర్డినేటర్ రావి సౌజన్య, 42 డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష, దోమకొండ అశోక్ మాట్లాడుతూ అమరావతి రాజధాని బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర ప్రజలంతా రుణపడి ఉంటారని తెలిపారు. నేడు అమరావతి బిల్లు ఆమోదమైన సందర్భంగా రాష్ట్ర ప్రజలు ఈ పండుగ వేడుకల్లో స్వచ్ఛందంగా పాల్గొనడం శుభపరిణామం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి పట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రహణం నేటితో వీడిందన్నారు. అమరావతి రాజధానిని ప్రపంచ స్థాయి రాజధాని లో నెంబర్ వన్ రాజధానిగా నిర్మించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్డీఏ కోటమి ప్రభుత్వ సహకారంతో అమరావతిలో రాజధానికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మహదేవ అప్పాజీ, మరుపిల్ల రాజేష్, ఉమ్మడిశెట్టి బహుదూర్, లింగం శివప్రసాద్, స్టాలిన్, సోడిశెట్టి రాధా, చెన్నకేశవుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కి అమరావతి రాజధాని అజేయం ...

### తెదేపా నాయకులు కొత్త నాగబాబు




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్ (నాగబాబు) మాట్లాడుతూ అమరావతి రాజధానిని ఎడారి, స్మశానంగా మార్చిన వ్యక్తి గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని, రాష్ట్ర ప్రజలతో మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడి ప్రజలను అయోమయానికి గురి చేసిన వ్యక్తి జగన్ రెడ్డి అన్నారు. భారతదేశంలో రాజధాని లేని రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన ఘనత జగన్ రెడ్డి కె దక్కింది అన్నారు. దేవతల రాజధాని అయిన అమరావతిని జగన్ రెడ్డి హేళన చేస్తూ మావిగన్ గా పేరు పెట్టమనడం చూసి రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి రాక్షస పాలనకు విసుగెత్తిన ప్రజలు 151 సీట్లు నుండి 11 సీట్లకి తీసుకువచ్చారని, జగన్ రెడ్డి ఇంకా బుద్ధి తెచ్చుకోకుండా అమరావతి రాజధానిపై విషం చిమ్ముతున్నాడని విమర్శించారు.గత జగన్ రెడ్డి పాలనలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో యావత్ భారతదేశం చూసింది అన్నారు. జగన్ రెడ్డి పెట్టిన ఇబ్బందులు ఇప్పటికీ మర్చిపోలేమన్నారు.జగన్ రెడ్డి లాంటి రాక్షసుడు పాలనకు చమర గీతం పాడడానికి అమరావతి రైతులు కీలక పాత్ర పోషించారన్నారు.రాబోయే రోజుల్లో జగన్ రెడ్డి వంటి రాక్షసుడు రాష్ట్ర ప్రజలను మోసం చేయకుండా, అమరావతి రాజధానిని కదిలించకుండా, అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతాన్ని నాశనం చేయకుండా కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన సందర్భంలో, ఈరోజు పార్లమెంటు ఉభయసభల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని అమరావతి ఆమోదించి, అంగీకారం తెలిపిందన్నారు. ఇది భారత దేశ చరిత్రలో ప్రప్రథమంగా ఒక రాష్ట్రానికి రాజధానిని నిర్దేశిస్తూ పార్లమెంట్లో తీర్మానం చేయడం చారిత్రాత్మకమని, ఈ ఘనత చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమైందని అన్నారు. త్వరలో రాష్ట్రపతి ఆమోదముద్రతో ఆంధ్రప్రదేశ్ కి అమరావతి రాజధానిగా నోటిఫై చేయడం జరుగుతుందని, అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులే కాకుండా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ప్రజానీకం ఆనందాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు.అమరావతి రాజధాని సృష్టికర్త చంద్రబాబు నాయుడు ని, చంద్రబాబు పడిన కష్టం, శ్రమ ఈరోజు ఫలించిందని అన్నారు.రాష్ట్రానికి అమరావతి రాజధానిగా చట్టబద్దత బిల్లు ను వ్యతిరేకిస్తూ వైసీపీ ఎంపీలు వాకౌట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వైసీపీ నాయకుల అసలు రంగు బయటపడిందని, ఊసరవెల్లి సైతం ఉలిక్కిపడేలా జగన్ రెడ్డి కొత్తగా మావిగన్ అనే కొత్త సినిమాకి తెర తీశాడు అని ఎద్దేవా చేశారు.ఇకముందు ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## జై అమరావతి జై జై అమరావతి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ భారత పార్లమెంట్లో బిల్లు ఆమోదం పొందడం ఐదు కోట్ల ఆంధ్రుల చిరకాల స్వప్న మని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్యా విభాగం అధ్యక్షులు సోలంకి రాజేంద్ర కుమార్ జైన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదని అది తెలుగుజాతి ఆత్మగౌరానికి మరియు రాబోయే తరాల ఉపాధికి నిలయమని ఉద్ఘాటించారు. అమరావతి అంటే ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ పెట్టుబడులు మరియు లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు అభివృద్ధికి చిరునామాగా నిలిచే ఈ ప్రజా రాజధాని అడ్డుకోవలెను చూసిన శక్తులకు ఈ బిల్లు ఆమోదం ఒక గట్టి సమాధానమనే ఆయన స్పష్టం చేశారు నవ్యాంధ్ర శిల్పి నారా చంద్రబాబు నాయుడు అద్భుత దర్శిని కథ వల్లే అమరావతి నేడే ఈ స్థాయికి చేరుకుందని ఆయనకు ఆదారు యువ నాయకుడు నారా లోకేష్ గారు ఐటీ మరియు పారిశ్రామిక రంగాల్లో అమరావతిని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నరని, కూటమి ప్రభుత్వ ఏర్పాట్లు కీలకపాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ అండ, భారత ప్రధాని నరేంద్రమోడీ హోంశాఖ మంత్రి అమిత్ షా సహకారం ఆంధ్రప్రదేశ్ ప్రగతికి శ్రీరామరక్ష అని ప్రజా రాజధాని అమరావతి అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సోలంకి రాజేంద్రకుమార్ జైన్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

## జై అమరావతి జైజై అమరావతి అంటూ కాగడాల ప్రదర్శన




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమరావతి రాష్ట్రానికి పట్టిన గ్రహణం వీడింది ఉభయ చట్టసభల్లో ఆమోదం పొందింది జై అమరావతి జై జై అమరావతి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివన్న చిన్ని ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గం చిట్టినగర్ సెంటర్ వద్ద తెలుగు యువత ఆధ్వర్యంలో అమరావతికి కాగడాల ప్రదర్శన సంఘీభావం తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఆర్ మాధవ మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన జగన్ గ్రహణం ఇప్పుడే వీడిందని ప్రజలు ఆనంద పడుతున్నారు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర అమరావతి రాజధానిగా ఎన్నో పెద్ద పెద్ద సమస్యలను తీసుకొస్తూ ఇక్కడున్న వైసీపీ క రుడుగట్టిన నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. జగన్ పులివెందులఎమ్మెల్యే రాజధానిని మూడు ముక్కలుగా చేసి యువత భవిష్యత్తును నాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి యువతకి మాయ మాటల్లో హామీలు ఇచ్చి మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో యువత బుద్ధి చెప్పారు.ఆంధ్ర ప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ యువతకి యువగలంలో ఇచ్చిన హామీలను ఒక ఒకటిగా నెరవేరుస్తున్నారు మొన్న జాబ్ కాలండర్ కూడా విడుదల చేశారు. యువత భవిష్యత్తుకు బంగారు బాట వేయడమే లక్ష్యంగా నారా లోకేష్ తన ధ్యేయంగా పెట్టుకున్నారు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని మొన్న జరిగిన చట్టసభల్లో అమరావతి బిల్లు కృషిచేసి తోటి ఎంపీలు కూడా కలిసి తన గళం విప్పి నందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు ఐదు కోట్ల ఆంధ్రుల కల సాకారం చేసినందుకు హృదయపూర్వక అందరికీ మరియు కూటమి ప్రభుత్వానికి పేరుపేరు ధన్యవాదాలుతెలుగుదేశం పార్టీ 49 డివిజన్ బాడుగు వెంకన్న ధనుకుల హరికృష్ణ,39, 44,,క్లస్టర్ ఇంచార్జ్ బడుగు గణేష్, గొల్లపూడి మార్కెట్ డైరెక్టర్ మైలపల్లి రాజు,45సెక్రటరీ సుభాని,తెలుగు యువత నాయుకులు పైలా సతీష్, దేవర కళ్యాణ్, బేవర లోకేష్ టీ ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు మోడీ రాజు,కుంచెం బాలకృష్ణ,అబ్రహం, నాగిరెడ్డి, దుర్గారావు, లాల, శ్రీకాంత్, కోసూరు నూకరాజు, దాసిన శంకర్, సారిపల్లి వినయ్, ప్రణీత్ కుమార్, గుండెల రామ, కోటి, నాని, గౌరీ రెడ్డి, చంద్ర శేఖర్, బొమ్మిడి త్రినాథ్, చంటి, తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ తహసీల్దార్ కార్యాలయంలో వేడుకలు








**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని గా అమరావతి లోకసభ లో తీర్మానం అత్యధికముగా అన్ని పార్టీ ల సభ్యుల మద్దతు తొ ఛైర్మెన్ ఆ మోదించడం పురస్కరించుకొని గురువారం సాయంత్రం విజయవాడ వెస్ట్ తహసీల్దార్ దాసరి రిబ్కా రాణి ఽ డిప్యూటీ తహసీల్దార్ పి.విజయలక్ష్మి ల ఆధ్వర్యములో తమ ఆఫీస్ సిబ్బంది తొ కలసి అంగ రంగ వైభవముగా ఘనముగా నిర్వహించారు..ఆఫీస్ ని విద్యుత్ కాంతులతొ అలంకరించి, హిస్టరికల్ అమరావతి అని ముగ్గులు వేసి వాటిని పూల తొ రంగవల్లి గా తీర్చి ఆనందం తొ కేక్ కట్ చేసి పార్లమెంట్ లో సహకరించిన పార్టీ లకు, నేతలకు, భారత దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రిబ్కా రాణి మాట్లాడుతూ ప్రజా రాజధాని అమరావతి కి చట్ట బద్దత వచ్చిన సందర్బముగా సాటి సిబ్బంది కి ఉత్సాహపరుస్తూ మునుముందు రాష్ట్ర అభివృద్ధి కి ఇంకా బాధ్యత తొ రెట్టింపు ఉత్సాహముతో పని చేస్తు అటు ప్రజలకి, ప్రభుత్వానికి మధ్య వారధి ల పని చేస్తు రాష్ట్ర అభివృద్ధి కి ఎంతో కృషి చేయాల్సిన అవసరం మనందరి బాధ్యత గా గుర్తురిగి ఉండాలని సూచించారు.

## అమరావతిపై రేణుక చౌదరి వ్యాఖ్యలు సరికాదు

### సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3: (వార్తా ప్రభ ప్రతినిధి)** అమరావతిపై రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా తెలంగాణ ఎంపీ రేణుక చౌదరి మాట్లాడుతూ అది అమరావతి కాదు కమరావతి అంటూ ఒక సామాజిక వర్గానికి ముడి పెడుతూ మాట్లాడడం సరికాదని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కుల మతాలకు అతీతంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని కులాలవారు అన్ని మతాలవారు శాయశక్తులా పాటుపడుతున్నారని, ఈ దశలో కులాల మధ్య చిచ్చుపెట్టేలా రేణుక చౌదరి మాట్లాడడం దారుణమని ఆయన విమర్శించారు. ఆంధ్రుల రాజధాని అమరావతిని ఒక కులంతో ముడి పెట్టడం వల్ల ప్రాంతాల మధ్య, కులాల మధ్య విద్వేషాలు పెరిగేందుకు అవకాశం కలుగుతుందని ఆకుల శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఐదు కోట్ల ఆంధ్రుల కల అయిన అమరావతిపై వ్యాఖ్యలు చేసేటప్పుడు రేణుక చౌదరి వంటి సీనియర్ ఎంపీలు ఆలోచించి మాట్లాడాలని హితవు పలికారు. తెలంగాణ ఎంపీగా ఉన్న రేణుక చౌదరి ఆంధ్ర ప్రదేశ్ రాజధానిపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ఆంధ్ర ప్రజలు హర్షించబోరని ఆకుల శ్రీనివాస్ హెచ్చరించారు. ఇకనైనా ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలు చేయకుండా ఉంటే మంచిదని రేణుక చౌదరికి హితవు పలికారు.

## "మానవత" చలివేంద్రాలు





**గన్నవరం,ఏప్రిల్ 3 ( వార్త ప్రభ ప్రతినిధి ):** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గన్నవరం గాంధీ చౌక్ సెంటర్లోనూ, వెంకటేశ్వర థియేటర్ సమీపంలోనూ ఏర్పాటు చేసిన చలివేంద్రాలను గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వి శివప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గన్నవరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి సిఐని సత్కరించారు. అనంతరం మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. లక్నో ఎయిర్పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు దంపతుల దాతృత్వంతో మజ్జిగ వితరణ చేపట్టారు. ఈ వేసవికాలమంతా రెండు చోట్లా ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్విరామంగా చల్లటి తాగునీరు అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలక్రిష్ణమూర్తితోపాటు, కన్వీనర్ కర్ర వరప్రసాద్, అధ్యక్షుడు వీసం ప్రసాదరావు, కార్యదర్శి వివి కృష్ణమోహన్, కోశాధికారి పొట్లూరి రామకృష్ణారావు, కమిటీ సభ్యులు గన్నే వెంకట్రావు, ఎస్ డి లాల్, వడ్లమూడి వెంకటేశ్వరరావు, వడ్లమూడి చంద్రశేఖర రావు, మోటమర్రి శేఖర్, ఎస్ ఏ వల్లి శివప్రసాద్ రెడ్డి, సంజీవరెడ్డి తదితర మానవతా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# అమరావతికి చట్టబద్ధత....

● రాష్ట్ర ప్రజలు రైతులు కేరింతలు. జై.. జైలు.... ● ప్రపంచ స్థాయి రాజధాని అమరావతి...● ప్రజావేదిక కూల్చడమే జగన్ పతనం ప్రారంభం... మళ్లీ జగన్ "మావి గన్ అంటూ" విష ప్రచారం...● మోదీ, అమిత్ షా, చంద్రబాబు, లోకేష్. పవన్ లకు జై జైలు... ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్..









**అమరావతి ఏప్రిల్ 3 (వార్తాప్రభ ప్రతినిధి).** పార్లమెంట్‌లో 50 పార్టీలు ఉంటే వైసీపీ మినహా అన్ని పార్టీలు రాజధానిగా అమరావతికి చట్టబద్దత కల్పించే అంశంపై మద్దతు తెలపడంతో ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలు రైతులు వైసీపీ మినహా అన్ని రాజకీయ పార్టీలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి మోదీ కి హోం మంత్రి అమిత్ షాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు లోక్ సభ లోక్ సభ స్పీకర్ కు ప్రజలు రైతులు జై జైలు పలికారు రాష్ట్రమంతా సంబరాలు జరుపుకున్నారు కేంద్ర ప్రభుత్వ రాజముద్రతో ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజల ఆశలు ఆశయాలు నెరవేరాయి. పార్లమెంట్లో 50 పార్టీలు ఉంటే వైసిపి మినహా అన్ని పార్టీలు రాజధానిగా అమరావతికి చట్ట భద్రత కల్పించే అంశం పై మద్దతు పలకడం హర్షణీయం. ఈ రాష్ట్రంలో ఓట్లు పొంది, ఇక్కడి నుంచి ఎంపీలుగా ఎన్నికైన వ్యక్తులు మాత్రం రాష్ట్రానికే ద్రోహం చేసేలా చర్యలు వైసీపీ ఎంపీలు వ్యవహరించారు అమరావతికి చట్టబద్దత కల్పించే బిల్లును పార్లమెంట్‌లో వైసీపీ ఎంపీలు దుర్మార్గంగా వ్యతిరేకించారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత దీనికి పూర్తి స్థాయి చట్టబద్దత వచ్చింది. అన్ని విధాలా సహకరించిన ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా లకు రాష్ట్ర ప్రజలు రైతులు ధన్యవాదాలు. రాష్ట్రంలో రైతులు ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు తెలుగుదేశం పార్టీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు పార్లమెంటులో ఉండే అన్ని రాజకీయ పార్టీలను, ఎంపీలను రాష్ట్ర ప్రజలు రైతులు అభినందిస్తున్నారు లోక్‌సభ స్పీకర్ కు, రాజ్యసభ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియచేస్తున్నారురాజకీయ వైరుద్యాలు, వ్యక్తిగత బేధాభిప్రాయాలు ఉన్నప్పటికీ అన్ని పార్టీలు సహకారం ఇచ్చారు కానీ ఒక్క వైసీపీ మాత్రమే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించింది. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రాంతీయ పార్టీలు కూడా సహకరిస్తాయి. కానీ రాష్ట్రం నాశనమైనా పర్వాలేదని పట్టుదలగా వ్యవహరించారుఅమరావతి నాశనం అయినా పర్వాలేదని అనుకున్నారు. కేంద్ర ప్రభుత్వ రాజముద్రతో 5 కోట్ల ఆంధ్రుల ప్రజల ఆశలు ఆశయాలు నెరవేరాయి. అమరావతిని ఇక భవిష్యత్తులో ఎవరూ ఏమీ చేయలేరు. జగన్ పాలనలో రాజధాని ఏదో చెప్పలేని దుర్మార్గపు పరిస్థితులను. మా రాజధాని అమరావతి అని చెప్పుకునే పరిస్థితిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకురావడం తో అమరావతి రైతులు జై జైలు పలికారు పార్లమెంటు లో అమరావతికి చట్టబద్ధత దక్కటంతో జయహో అమరావతి, ప్రధాని మోదీ హోంమంత్రి అమిత్ షా నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో భారీ బైక్ ర్యాలీలు ప్రదర్శనలు భారీ కేక్ కటింగ్ లు చేసి అమరావతి లో కూడా సంబరాలు జరుపుకున్నారు అమరావతి ప్రాంతంలోని రైతులు ప్రజలకు మిఠాయిలు పనిచే శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు రాష్ట్రంలో అనేక ప్రాంతాలను భారీగా టపాసులు పేలుస్తూ,పార్టీ శ్రేణులు సంబరాలు పండుగలా జరుపుకున్నారు.

మా రాజధాని అమరావతి గర్వంగా చెప్పు కొనేలా ... అమరావతికి చట్టబద్రత బిల్లు ఆమోదం పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ హర్షం వ్యక్తం చేశారు అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ ఆమోదం లభించడంతో ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిఫలంగా నిలిచిందని ఆయన అన్నారు నా రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ నా రాజధాని అమరావతి అనే భావనతోనే ప్రతి ఆంధ్రుడు గర్వంగా చెప్పుకునే రోజు వచ్చిందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు అమరావతి కోసం 1631 రోజులు రైతులు మహిళలు వీరవని తల్లా ఎన్నో కష్టాలు పడి పోరాటం చేసిన రోజులు ఇంకా మర్చిపోలేదని రైతులు మహిళలు కన్నీళ్లు మరువలేమన్నారు ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరగానికి గౌరవానికి ప్రతిగా నిలిచిందన్నారు ఈ బిల్లు ఆమోదం స్వర్ణాంధ్ర నిర్మాణము కీలకమైన నిలుస్తుందని ఆయన ఆశభవం వ్యక్తం చేశారు ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు గత వైసీపీ ప్రభుత్వంలో మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన విమర్శించారు ప్రజావేదికను కూల్చివేయడంతో జగన్ పతనం ప్రారంభమైందని ఆయన తెలిపారు. మళ్లీ మావిగన్ అని, మూడు రాజధాని పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జగన్ చేయడంతో దుర్మార్గమని ఆయన మండిపడ్డారు అమరావతి ఆత్మగౌరవం నిలిచిందన్నారు పార్లమెంట్ రాజధానికి నేడు తిరుగులేని శాసనం దక్కిందని ఆయన తెలిపారు అమరావతికి పట్టిన గ్రహణం నేటితో వీడిందని రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ విభజన చట్టానికి సవరణ చేసే బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు వైసీపీ జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి. నేడు రాష్ట్ర రాజధాని అమరావతి బిల్లు కోసం రాష్ట్రమంతా అండగా నిలబడితే ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నా వైసిపి ఎంపీలు వెన్నుచూపటం దుర్మార్గమని ఆయన అన్నారు తమ ఓటుతో గెలిచిన పార్లమెంటు కు వెళ్ళిన ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రయోజనాల కంటే. వైసిపి నేత లు కక్షలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## వీధి కుక్కల సమస్యల నియంత్రణకు వార్డు లెవెల్ కమిటీ సభ్యులతో సమావేశం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వీధి కుక్కల సమస్యల నియంత్రణకు వార్డు లెవెల్ కమిటీ సభ్యులతో సమావేశాని విజయవాడ నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డి. హరీష్ నిర్వహించారు. ఈ సమావేశంలో వీధి కుక్కల సమస్యలను శానిటరీ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన వార్డ్ లెవెల్ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవికాలం దృశ్య వీధి కుక్కల కోసం ఏర్పాటుచేసిన డాగ్ ఫీడింగ్ జోన్లలో జంతువుల దాహం తీర్చేందుకు ప్రత్యేకంగా నీరు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్డు కమిటీ సభ్యులందరూ వారానికి ఒక్కసారైనా సమావేశం నిర్వహించుకుని ఆ వార్డు లోని వీధి కుక్కల సమస్యలపై సమీక్షించాలని అన్నారు.

## మాన్యులకు ఒక న్యాయం సామాన్యులకు మరొక న్యాయమా?



**మచిలీపట్నం ఏప్రిల్ 3 ( వార్త ప్రభ ప్రతినిధి ):** నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని అక్రమంగా కూల్చివేశారని చదలవాడ వీరేంద్ర, శ్రీపతి భానుమూర్తి శుక్రవారం కొబ్బరి తోట నందు నిర్వహించిన విలేకరుల సమావేశం లో తమ ఆవేదన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీరేంద్ర మాట్లాడుతూ నగరపాలక సంస్థ అధికారులు నూతనంగా నిర్మిస్తున్న భవనమును ఎందుకు కూల్చివేశారో అర్థం కావటం లేదన్నారు. ప్లాన్ అప్రూవల్ ఇవ్వడానికి అధికారులు, కొబ్బరి తోట లో ఒక తెలుగుదేశం పార్టీ నాయకుని ఆదేశాల మేరకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. నగరంలో అనుమతులు లేని నిర్మాణాలు అనేకం ఉన్నాయని వాటిని ఈ విధంగానే కూల్చివేస్తారా అంటూ ప్రశ్నించారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర ఏ అనుమతి తీసుకొని బెల్లం కొట్టు సందులో కమర్షియల్ బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపట్టారు? వాటిని కూల్చివేసే ధైర్యం అధికారులకు ఉందా? అని అన్నారు. మేము సామాన్యులం కాబట్టే మాపై ఈ చిన్న చూపు అని అధికారులను విమర్శించారు. మాన్యులకు ఒక న్యాయం సామాన్యులకు మరొక న్యాయమా? అన్నారు. పొలిటికల్ వ్యవస్థ పై తమకు నమ్మకం లేదని న్యాయస్థానంపై పూర్తి నమ్మకం ఉందని తమకు జరిగిన అన్యాయాన్ని న్యాయస్థానంలో తేల్చుకుంటామని అన్నారు. తమ దగ్గర ఉన్న డాక్యుమెంట్లను మీడియా ముందు చూపించారు. వాటినే కోర్టులో సాక్షాదారులుగా ప్రొడ్యూస్ చేస్తామన్నారు.

## పదవ తరగతిలోకి ప్రవేశించే విద్యార్థుల పట్ల అత్యంత శ్రద్ధ తీసుకోండి.

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలీపట్నం ఏప్రిల్ 3 వార్తా ప్రభ (ప్రతినిధి):** జిల్లాలో 9వ తరగతి నుండి 10వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థుల పట్ల ఇప్పటినుండే ప్రత్యేక శ్రద్ధ వహిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రత్యేక అధికారులతో విద్యార్థులకు చదువు నేర్పే విషయమై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను ఇదివరకు 9 వ తరగతి నుండి పదవ తరగతికి చేరుకుంటున్న విద్యార్థులకు ప్రత్యేకించి ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చామన్నారు. పాఠశాలల ప్రత్యేక అధికారులు ప్రధానోపాధ్యాయులతో కలిసి ఈనెల నాలుగో తేదీన గ్రామాల్లో పర్యటించి 10 లేదా 20 ఇళ్లు తిరిగి అక్కడ 9వ తరగతి నుండి 10వ తరగతిలో ప్రవేశించిన విద్యార్థులు ఉదయాన్నే 5 గంటలకు లేచి చదువుకుంటున్నారా లేదా విచారించాలని అవసరమైతే వారి తల్లిదండ్రులతో కూడా మాట్లాడి చదువుకునేలా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతిరోజు ఆ విద్యార్థి ఉదయమే పాఠశాలలో జరిగే పాఠాన్ని ముందుగానే చదువుకొని పాఠశాలకు వెళ్లాలని ఆ తర్వాత ఇంటికి వచ్చాక అదే పాఠాన్ని మరల ఒకసారి చదువుకుంటే బాగా అర్థమవుతుందన్నారు. ఆ విధంగా విద్యార్థులు చదువుకుంటున్నారా? లేదా? విచారించాలన్నారు. ఒక నెల రోజుల పాటు విద్యార్థులు ఉదయమే లేచే అలవాటు చేసుకుంటే ఆ తర్వాత వారు అలానే చదువు కొనసాగిస్తూ ఫలితాలు బాగా వస్తాయన్నారు. ఆ విద్యార్థుల తల్లిదండ్రులకు కలెక్టరేట్ నుండి సందేశాలు పంపించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల నుండి వారి పాఠ్యపుస్తకాలను తీసుకొని ప్రస్తుతం పదవ తరగతికి వచ్చిన విద్యార్థులకు అందజేసి వారు చదువుకునేలా చూడాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుని దగ్గర వారి తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థుల జాబితా ఉంటుందని, ఆ విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఇప్పటి నుండే సంప్రదించి చదువుకునేలా ప్రేరేపించాలన్నారు. అలా చేస్తే ఆ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులు చెందే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో చదువులో వెనుకబడిన విద్యార్థులకు కనీస అభ్యాసం చెప్పేందుకు గ్రామాల్లో కొందరు వాలంటీర్లు ముందుకు వచ్చారని, వారిని మండల ప్రత్యేక అధికారులు సంప్రదించి అభినందించాలని, అటువంటి మూడవ గ్రేడ్ లో ఉన్న ఆ విద్యార్థులను మొదటి గ్రేడులోకి తీసుకుని వచ్చే విధంగా కృషి చేయాలని వాలంటీర్లను కోరాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖాధికారి సుబ్బారావు, ఎంఈఓ లు, మండల ప్రత్యేక అధికారులు ఉన్నత పాఠశాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత నగర నిర్మాణానికి శ్రీకారం.

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలీపట్నం ఏప్రిల్ 3 ( వార్త ప్రభ ప్రతినిధి ):** మచిలీపట్నం నగరాన్ని ప్లాస్టిక్ వ్యర్థాల రహితంగా, శుభ్రంగా, పచ్చదనంతో నింపిన ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ శుక్రవారం వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. నగరంలోని రహదారులు భవనాలు శాఖ అతిథి గృహం సమీపంలోని ఎన్జీఓస్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని, 'స్వచ్ఛాయుధం' అనే సాధనం ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన, పచ్చదనంతో నిండిన నగరాన్ని నిర్మించగలమని అన్నారు. మచిలీపట్నం నగరాన్ని ప్లాస్టిక్ వ్యర్థాల రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను సులభంగా ఏరేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఒక సాధనాన్ని పరిచయం చేశారు. కింద భాగంలో చిన్న మేకు అమర్చిన కర్రను స్వచ్ఛాయుధంగా పిలుస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా రోడ్లు, వీధులు, ప్రజా ప్రదేశాల్లో పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను సులభంగా సేకరించవచ్చని పేర్కొన్నారు. అలాగే, తమ ప్రాంతంలో ప్రతిరోజూ 15 నుంచి 30 నిమిషాల పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వారిని 'స్వచ్ఛ యోధులు'గా గుర్తించనున్నట్లు తెలిపారు. సమాజం కోసం సేవా దృక్పథంతో ముందుకు వచ్చే యువత, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక సేవకులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం నగరంలో ప్లాస్టిక్ లిట్టరింగ్‌ను తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, అలాగే మున్సిపల్ సిబ్బంది డ్రైన్ క్లీనింగ్, కమర్షియల్ శానిటేషన్ వంటి ఇతర కీలక పనులపై మరింత సమయం కేటాయించేలా చేయడం అని జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రజల సహకారంతో నగరాన్ని అందరూ గర్వించేలా క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దవచ్చని ఆయన అన్నారు. "మన నగరం -- మన బాధ్యత" అనే భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గల వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకుని 'స్వచ్ఛ యోధులు'గా సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో నగర కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, ఎన్నారై డాక్టర్ గార్నెపూడిరాజేంద్ర, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ పి శ్రీరామ్, వెహికల్ డిపో ఇంచార్జ్ కళా కేశవ,మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రాజధాని తెలుగు ప్రజల ఆశా సౌధం

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రధాని మోడీ కు ధన్యవాదాలు
డబుల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధి రాష్ట్రం
మావిగన్ అంటూ జగన్ నీచ రాజకీయాలు
మైలవరం నియోజకవర్గ బిజెపి నాయకులు నూతలపాటి బాలకోటేశ్వరావు (బాల)



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 03(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు సగౌరవంగా చెప్పుకునేలా అమరావతి రాజధాని రూపుదిద్దుకుంటుందని, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అమరావతికి చట్టబద్ధ కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకు ధన్యవాదాలు తెలిపారు మైలవరం నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు నూతలపాటి బాలకోటేశ్వరావు (బాల). కొండపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధానికి చట్టబద్ధ కల్పించి రాష్ట్రానికి శాశ్వత రాజధాని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు ధన్యవాదాలు తెలిపారు. నాడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం అమరావతి రాజధానికి ప్రధానమంత్రి చట్టబద్ధ కల్పించారని, డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపించారని అన్నారు. గత ప్రభుత్వం అమరావతి రాజధాని భ్రష్టు పట్టించి, ప్రజలకు కనీస అభివృద్ధి అందించలేదని విమర్శించారు. నేడు మావిగన్ పేరుతో నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే కొనసాగితే కనీసం పోటీ చేసే అవకాశం లేకుండా రాష్ట్ర ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. అమరావతి కోసం పోరాటం చేసిన ప్రతి ఒక్కరి కృషి నేడు ఫలించిందని... రాష్ట్రానికి అన్ని హంగులతో కూడిన శాశ్వత అమరావతి రాజధాని గా రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి కొండపల్లి మున్సిపల్ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి సుదీప్త,బిజెపి ప్రధాన కార్యదర్శి దాము భవాని, జి కొండూరు మండల అధ్యక్షులు చల్లా మల్లేశ్వర రావు, గొల్లపూడి నాయకుడు దుద్దుకూరి తిరుపతి నాయుడు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కూనల యుగంధర్ పాల్గొన్నారు.

## మీ కృషి... అమరావతి చరిత్రలో షరీఫ్ పేరు చిరస్మరణీయం

### నాటి మీ నిర్ణయమే నేటి అమరావతికి ప్రాణం పోసింది

### ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ అఫ్సర్

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 03 (వార్తా ప్రభ ప్రతినిధి):** నాడు ప్రతిపక్షాల ఒత్తిడికి వెరవకొండ కౌన్సిల్ చైర్మన్ హోదాలో అహ్మద్ షరీఫ్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం నేడు అమరావతి రాజధానికి ప్రాణం పోసింది,లోక్ సభ లో అమరావతి బిల్లు ఆమోదం పొందడంతో రాష్ట్ర రాజధానిగా అమరావతి చరిత్రలో అహ్మద్ షరీఫ్ పేరు అజరామరంగా నిలిచిపోతుందని ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ అఫ్సర్ తెలిపారు. పార్టీ విధేయత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ గా తమ అమూల్యమైన సేవలు అందించిన గౌరవనీయులు మొహమ్మద్ అహ్మద్ షరీఫ్ గొప్ప నాయకులు. విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన గొప్ప ఉదాహరణ. నమ్మినదాన్ని ఆచరణలో పెట్టటానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా మొక్కవోని దీక్షతో, దృఢ సంకల్పంతో ముందుకు సాగే నిఖార్సైన తెలుగుదేశం పార్టీ నాయకుడు అహ్మద్ షరీఫ్ అని అన్నారు.వై సి పి ప్రభుత్వం అనాలోచితంగా, లోపభూయిష్టమైన మూడు రాజధానుల బిల్లును శాసనసభలో అమోదింప చేసుకుని, మండలిలో ప్రవేశపెట్టి దానిని ఆమోదింప చేసుకోవటానికి చేసిన దుర్మార్గపు ప్రయత్నాలను అడ్డుకుని, బెదిరింపులు లెక్కచేయక కఠోర పరిస్థితులను ప్రశాంత వదనం అని తెలిపారు. తెలుగుదేశం పార్టీలో మరియు అమరావతి ప్రజల గుండెల్లో మీ స్థానం ఎప్పటికీ నిలిచిపోతుందని తెలిపారు.



## మొక్కల సంరక్షణ, కాలుష్య నివారణ పై చర్యలు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి )** మొక్కల సంరక్షణ, కాలుష్య నివారణ పై విజయవాడ నగర పాలక సంస్థ చర్యలు తీసుకుంటుందని స్పెషల్ ఆఫీసర్ మరియు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. ఆదివారం [redacted]



## చైర్మన్ ఆదేశాలతో వక్ఫ్ బోర్డ్ ఆస్తుల స్వాధీనం



**అనుమసముద్రంపేట ఏప్రిల్ 03 (వార్తాప్రభ ప్రతినిధి) రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ హాజీ షేక్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు** ఏఎస్ పేట మండలంలోని హసనాపురం శ్రీకొలను గ్రామాలలో ఉన్న పీర్ల మాన్యం స్థలాన్ని రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ కార్యదర్శి ఏఎస్ పేట దర్గా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ "ఈవో" షేక్ మొహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ షేక్ ఖుదావన్, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధికారి షేక్ అలీ భాష ఇతర వక్ఫ్ బోర్డ్ అధికారులు పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు.సర్వే నెంబర్ 425,426లో 11 ఎకరాల 50 సెంట్లు స్థలాన్ని గుర్తించి వాటిని గత రెండు రోజుల నుండి జంగల్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ స్థలాలు లీజుకు కావలసిన వారు ఏఎస్ పేట దర్గా ఈవో కార్యాలయంలో లీజు దారులు తమ వివరాలు ఆధార్ కార్డుతో సాంప్రదించాలని ఈవో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాక్రాంతంలో ఉన్న వక్ఫ్ బోర్డ్ ఆస్తులను చైర్మన్ ఆదేశాల మేరకు గుర్తించి వాటిని పరిశీలించి స్వాధీన పరుచుకొని వక్ఫ్ బోర్డ్ ఆస్తుల్లో చేర్చడం జరుగుతుందన్నారు.

## మేకపాటి స్వగృహంలో ఘనంగా అమరావతి వేడుకలు

### ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరింది

### – మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి

### నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ మేకపాటి శాంతి కుమారి



**ఆత్మకూరు ఏప్రిల్ 03 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంటు ఉభయ సభల్లో చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక నిర్ణయం అని మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతి కుమారి అన్నారు.మర్రిపాడులోని వారి స్వగృహంలో మన రాజధాని – మన అమరావతి ముగ్గువేసి దీపాలు వెలిగించి బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని చేయడానికి సహకరించినటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృషి చేసినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ బాబుకి ముఖ్యంగా అమరావతి రైతులకు వారి కృషికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల స్ఫూర్తితో రైతుల త్యాగంతో నిర్మితమవుతున్న ఈ రాజధాని శాశ్వతంగా నిలుస్తుంది అనడం సందేహం లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని తెలియజేశారు.

## పిటికటి వెంకటేశ్వర్లు త్వరగా కోలుకోవాలి

### వెంకటేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహణ

**ఆత్మకూరు ఏప్రిల్ 3 (వార్తాప్రభ)** ఆత్మకూరు ప్రాంతానికి చెందిన పిడికిటి వెంకటేశ్వర్లు అందరికీ తలలో నాలికల ఉంటూ ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయతగా పలకరించే వ్యక్తి.ప్రతిఒక్కరికి సుపరిచితుడైన మన ఆత్మకూరు వాసి నెల్లూరు జిల్లా మాజీ తెలుగు యువత అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నిన్న జరిగిన ప్రమాదంలో గాయపడడం జరిగింది. తదనంతరం మెరుగైన చికిత్స కోసం చెన్నైకి తరలించారు. చెన్నైలో చికిత్స పొందుతూ ఉండడంతో ఆ దేవుని దయతో వారి ఆరోగ్యం బాగుపడి త్వరగా కోలుకొని అందరితో కలిసి మరల పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకునేలా దీవించాలని కోరుతూ ఆత్మకూరు పట్టణ టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆత్మకూరులోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉదయగిరి సుధాకర్ ఎస్సీ సెల్ టౌన్ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ ప్రవీణ్ కుమార్ చింత సునీల్ బొగ్గవరపు మహేంద్ర వెంకయ్య నోసిన శ్యామ్ కర్ర నాగేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.



## గుడ్ ఫ్రైడే శిలువ మార్గం...

**గుడ్లవల్లేరు:ఏప్రిల్ 3 ( వార్త ప్రభ ప్రతినిధి ):**గుడ్ ఫ్రైడేను పుర స్కరించుకుని గుడ్లవల్లేరు ఆర్సీఎం చర్చి ఫాదర్ మ్యాథ్యూ ఆధ్వర్యంలో శుక్రవారం శిలువ మార్గాన్ని ఏసు విశ్వాసులు నిర్వహించారు. క్రీస్తు వేషధారితో పాటు ఫాదర్ మాథ్యూ శిలువను మోస్తూ....అందర్నీ ఆకట్టుకున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి నిర్వహించిన ఈ శిలువ మార్గంలో ప్రార్థనలు చేస్తూ....ఏసు కీర్తనలను ఆలపిస్తూ విశ్వాసులు కొనసాగారు. కార్యక్రమంలో ఆర్సీఎం కమిటీ పెద్దలు, అధికసంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.



# స్పీడ్ పెంచిన కార్పొరేటర్ సాగి!!

■ప్రమాదాల మలుపులకు చెక్ ■ఎండను తరిమికొట్టి.. నీడను చేర్చిన నేత

■సొంత పనుల్లా పర్యవేక్షణ - క్షేత్రస్థాయిలో సందడి





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం కార్పొరేషన్ 49వ డివిజన్ పరిధిలోని శారద నగర్ ప్రధాన రహదారిపై నేడు ఒక వినూత్నమైన మార్పు కనిపించింది. ప్రమాదాలకు పొంచి ఉన్న ముప్పును పసిగట్టిన కార్పొరేటర్ సాగి సంతోష్ రావు స్వయంగా క్షేత్రస్థాయిలోకి దిగి జెసిబి యంత్రంతో రోడ్డు పక్కన అడ్డంగా పెరిగిన చెట్లు, ముళ్ల పొదలను తొలగించి దారిని సుగమం చేశారు. ముఖ్యంగా శారద నగర్ నుండి పద్మావతి కాలనీకి వెళ్లే మూల మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు పడుతున్న ఇబ్బందులను గమనించి, ఆ ప్రాంతాన్ని పూర్తిగా క్లియర్ చేయడమే కాకుండా రహదారిని సమతలం చేయించి ప్రమాదాల నివారణకు గట్టి చర్యలు తీసుకున్నారు. కేవలం రోడ్లే కాకుండా అపార్ట్మెంట్ల పరిసరాల్లో ఉన్న పొదలను కూడా శుభ్రం చేయిస్తూ ప్రజా ఆరోగ్యం పట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్న సంతోష్ రావు, పెరిగిపోతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్థానికుల సౌకర్యార్థం బహిరంగ ప్రదేశాల్లో ఉన్న సిట్టింగ్ బెంచీలను చెట్ల నీడలోకి మార్పించడం ఆయన పనితీరులోని మానవీయ కోణాన్ని ఆవిష్కరించింది. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించే ఇలాంటి ప్రజా ప్రతినిధుల వల్ల కాలనీల రూపురేఖలు మారుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు నాగండ్ల రవికుమార్, కాస సత్యనారాయణ తదితరుల సమక్షంలో కార్పొరేటర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధి పనుల వేగం చూస్తుంటే 49వ డివిజన్ మోడల్ డివిజన్‌గా మారుతుందనడంలో సందేహం లేదు అని స్థానికులు అభినందించారు.

# జర్నలిజం 'పూర్ణ'కుంభం.. విలువలకు నిలువెత్తు రూపం

### నిజాయితీకి చిరునామా ఏబీఎన్ పూర్ణ

### కన్నీటి సంద్రమైన 'జ్ఞాపకాల కలబోత'






**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 3: (వార్తా ప్రభ ప్రతినిధి)**అక్షరాన్ని ఆయుధంగా మలచుకుని, విలువలే శ్వాసగా బతికిన అరుదైన జర్నలిస్ట్ ఏబీఎన్ పూర్ణ అని, ఆయన భౌతికంగా మనమధ్య లేకపోయినా, ఆయన విడిచివెళ్లిన ఆశయాలు, వ్యక్తిత్వం నేటితరానికి స్ఫూర్తిదాయకమని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఇటీవల కన్నుమూసిన పూర్ణ జ్ఞాపకార్థం 'ప్రెస్ క్లబ్ అమరావతి' ఆధ్వర్యంలో బాలోత్సవ్ భవన్‌లో శుక్రవారం ఉదయం నిర్వహించిన 'జ్ఞాపకాల కలబోత' కార్యక్రమం భావోద్వేగాల మధ్య సాగింది.

**పదవీగర్వం లేదు.. పనిలో స్వార్థం లేదు:** మంత్రి కొలుసుముఖ్యమంత్రి నుంచి క్షేత్రస్థాయి కార్యకర్త వరకు అందరితోనూ సన్నిహిత సంబంధాలు వున్నప్పటికీ, పూర్ణలో ఏనాడూ గర్వం ఛాయలు కనిపించలేదని, పదవికి లొంగని నిక్కచ్చి స్వభావం ఆయన సొంతమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార – పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కొనియాడారు. తనతో వున్న దశాబ్దాల అనుబంధంలో పూర్ణ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎన్నడూ అర్థించలేదని, కలిసిన ప్రతిసారీ తోటి పాత్రికేయుల కష్టాలు, అక్రిడిటేషన్లు, ముఖ్యంగా నున్న గ్రామంలో జర్నలిస్టుల సొంత ఇంటి కలను నెరవేర్చే గృహనిర్మాణ ప్రాజెక్టు గురించే పరితపించేవారని గుర్తుచేసుకున్నారు. తప్పు జరిగితే మొహం మీదే ఎత్తిచూపే ధైర్యం, సరిదిద్దుకునేలా ప్రోత్సహించే గుణం వున్న పూర్ణ నిష్క్రమణ జర్నలిస్టు లోకానికే కాకుండా, తనకు వ్యక్తిగతంగానూ తీరని లోటని మంత్రి భావోద్వేగంతో చెప్పారు. పూర్ణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కోటికొక్కడు.. విలువలకు వారసుడు పూర్ణ:

**యార్లగడ్డ** నేటికాలంలో ఏబీఎన్ పూర్ణ లాంటి నిఖార్సయిన నిజాయితీపరులు కోటికొక్కరు మాత్రమే వుంటారని, ఆయన జర్నలిజం విలువలకు అసలైన చిరునామా అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నివాళులర్పించారు. పూర్ణ ఎప్పుడు కలిసినా తన వ్యక్తిగత అవసరాల గురించి కాకుండా, జర్నలిస్టుల అక్రిడిటేషన్లు, బస్ పాసులు, ఇంటి స్థలాలు, ప్రెస్ క్లబ్ సమస్యల పరిష్కారం కోసమే నిరంతరం తపించేవారని గుర్తుచేశారు. ఆయన అంతిమ యాత్రకు తరలివచ్చిన అశేష జనసందోహమే పూర్ణ తన జీవితకాలంలో సంపాదించుకున్న అసలైన ఆస్తి అని, ఆ నిష్కల్మషమైన వ్యక్తిత్వం ఆయన కుటుంబ సభ్యులకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆత్మీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే పూర్ణ కుటుంబానికి తామంతా ఎల్లవేళలా అండగా వుంటామని ఈ సందర్భంగా యార్లగడ్డ భరోసా ఇచ్చారు

**.కన్నీటి పర్యంతమైన సహచరులు** జర్నలిజం ప్రయాణంలో పూర్ణతో కలిసి నడిచిన పలువురు సీనియర్ జర్నలిస్టులు తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. పూర్ణ ఇద్దరు కుమార్తెలకు, కుటుంబ సభ్యులకు జర్నలిస్ట్ లోకం అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. పూర్ణతో సన్నిహితంగా కలిసి పనిచేసిన ఏబిఎన్ రామారావు, టీవీ 5 మూర్తి, నమస్తే తెలంగాణ సతీష్, నున్న హౌసింగ్ సొసైటీ సిఇవొ వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆంజనేయులు, టీవీ9 ఈశ్వర్, సాక్షి టీవీ సతీష్, ఎన్టీవీ ప్రసన్న, ఆంధ్రజ్యోతి భార్గవ్, ఉదయభాస్కర్, ప్రసాద్, వడ్లమూడి పద్మ, డివై ఆనంద్, రవి, మల్లేశ్వరరావు తదితరులు పూర్ణతో తమ అనుబంధాన్ని అణచుకోలేని కన్నీటితో గుర్తుచేసుకున్నారు. పూర్ణ స్మృత్యర్థం ప్రెస్ క్లబ్ అమరావతి ప్రతి సంవత్సరం పాత్రికేయులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య శిబిరాలు నిర్వహించాలని, పూర్ణ జ్ఞాపకాలతో 'స్మృతి సంచిక' వెలువరించాలని, పూర్ణ అమితంగా ప్రేమించిన విజయవాడ కృష్ణలంకలో ఒక రహదారికి ఆయన పేరిట నామకరణం చేసేలా ప్రయత్నించాలని సూచించారు. కుటుంబం తరఫున కార్యక్రమానికి హాజరైన పూర్ణ ఇద్దరు కుమార్తెలకు సహానుభూతి ప్రకటిస్తూ, సంతాపం తెలిపారు.

## నేడు, రేపు గుడ్లవల్లేరులో ఉచిత మెగా వైద్య శిబిరం...



**గుడ్లవల్లేరు:ఏప్రిల్ 3 ( వార్త ప్రభ ప్రతినిధి ):** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాజిలిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శని, ఆదివారాలు ఉచిత వైద్య శిబిరాల్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో పలువురు వైద్యులు ఎముకలు, కీళ్లు, నడుము, దంత, గుండె, హోమియో, బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ, మానసిక, నేత్ర వైద్య పరీక్షల వంటి వైద్యాన్ని ప్రముఖ హాస్పటల్స్‌లోని వైద్య నిపుణులచే అందించనున్నారని డాక్టర్ వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షల్లో అవసరమైన రోగులకు ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు

## అంగరంగ వైభవంగా వీరమ్మ తల్లి సంబరాలు....



**గుడ్లవల్లేరు:ఏప్రిల్ 3 ( వార్త ప్రభ ప్రతినిధి ):**వందేళ్ల చరిత్ర కలిగిన మామిడికోళ్ల శ్రీ వీరమ్మ తల్లి సంబరాలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు హైదరాబాదు, విజయవాడ, వైజాగ్, నాగాయలంక, ఏలూరు, కైకలూరు, భీమవరం, జిల్లాలో నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు విచ్చేశారు. ఈ సంబరాలకు వేలాదిగా భక్తులు విచ్చేశారు. అమ్మవారిని ప్రతిష్టించిన తోట దేవుడి భద్రయ్యను కూడా ఇక్కడి ఆరాధ్య దైవంగా కొలుస్తారు. అమ్మవారి వద్ద మొక్కుబడులు తీర్చుకునేందుకు సాంప్రదాయబద్ధంగా మహిళలు పాలు పొంగళ్లను అమ్మవారికి సమర్పించారు. సంబరాల ఏర్పాట్లను కమిటీ వారితో పాటు ఆలయ నిర్వాహకుడు మండా రాంబాబు, కమిటీ వారు పర్యవేక్షిస్తున్నారు. ఈ సంబరాల సందర్భంగా నిర్వహించే పోతురాజు విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అమ్మవారిని స్నానం చేయించి, వందేళ్ల సంస్కృతీ సాంప్రదాయాల్ని తలపిస్తూ పుట్టింటికి తీసుకెళ్లారు. పూర్వ కాలం నుంచి మామిడికోళ్ల జమిందారులు చిత్తర్వు వంశీయులు ఇంటి ఎదుట నుంచి అమ్మవారి ఊరేగింపును నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఊరేగింపుతో ఊరంతా సుఖ శాంతులు, పాడి పంటలతో వర్ధిల్లుతుందని స్థానిక భక్తులు విశ్వసిస్తున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు.



## సర్పంచ్ గా బొమ్ము వెంకటరమణ సేవలు అభినందనీయం

### అభినందన సభలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 03 (వార్తా ప్రభ ప్రతినిధి):** తుమ్మలపాలెం గ్రామ అభివృద్ధికి సర్పంచ్ గా బొమ్ము వెంకటరమణ అందించిన సేవలు అభినందనీయం అని అన్నారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్. పదవీ బాధ్యతలు చేపట్టి ఐదేళ్లు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా నిర్వహించి పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. పదవి చేపట్టినాటి నుండి గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి బొమ్మ రమణ ను ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జోత్స్న, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

### ఫ్రైడే శిలువ యాత్ర



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 03 (వార్తా ప్రభ ప్రతినిధి):** గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని క్రైస్తవ విశ్వాసులు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొండపల్లి పట్టణం, ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి పుర వీధుల్లో ఆర్ సీఎం చర్చి విచారణ గురువు ఫాదర్ మేడేపల్లి థామస్ ఆధ్వర్యంలో శిలువ యాత్ర నిర్వహించారు. ఆర్‌సీఎం చర్చి నుంచి ప్రారంభమైన ఈ యాత్ర మెయిన్ రోడ్డు, బీ కాలనీ, ఖిల్లా రోడ్డు, నాలుగు వంతెనల సెంటర్, రైల్వే స్టేషన్ సెంటర్, గీతా మందిర్ రోడ్డు మీదుగా తిరిగి చర్చి వద్దకు చేరుకుంది. యాత్రలో ఏసుక్రీస్తు శిలువ గీతాలు ఆలపించారు. పాపుల రక్షణ కోసం ఏసుక్రీస్తు అనుభవించిన శ్రమలు, శిలువ మార్గం, మానవాళి విమోచన కోసం చేసి త్యాగాన్ని స్మరించుకుంటూ భక్తులు శిలువను మోస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శాంతి, ప్రేమ, త్యాగ సందేశాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆర్ సీఎం చర్చి సంఘ పెద్దలు, విశ్వాసులు, యువత, మరియదళ సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా శివ గౌడ్.

### పెద్ద ఎత్తున అభినందనలు తెలిపిన బిజెపి, బిజెవైఎం శ్రేణులు అభినందనలు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 3 (వార్తాప్రభ):** కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శిగా విజయం సాధించిన శివా గౌడ్‌కు బీజేపీ,బీజేవైఎం నాయకులు అభినందనలు తెలిపారు.శేరిలింగంపల్లి అసెంబ్లీ పరిధిలో నాయకులు కలిసి ఆయనను సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు, టీఏసీ మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి,మారం వెంకటేశ్వర్లు, గొల్లపల్లి రాంరెడ్డి పాల్గొన్నారు.చందానగర్ డివిజన్ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి,హఫీజ్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు కైతాపురం జితేందర్‌తో పాటు బీజేపీ నాయకులు శివ యాదవ్, బీజేవైఎం నాయకులు నవీన్ రెడ్డి, మనోజ్ ముదిరాజ్, కిరణ్, సాయి పటేల్,అచ్యుత్ రెడ్డి, లోకేష్,రాజు గౌడ్,సంతోష్, విజయ్,పరమేశ్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# అమరావతికి చట్టబద్ధత..

- రాష్ట్ర ప్రజలు రైతులు కేరింతలు. జై.. జైలు....
- ప్రపంచ స్థాయి రాజధాని అమరావతి...
- ప్రజావేదిక కూల్చడమే జగన్ పతనం ప్రారంభం...
- మళ్లీ జగన్ "మావి గన్ అంటూ" విష ప్రచారం...
- మోదీ, అమిత్ షా, చంద్రబాబు, లోకేష్, పవన్ లకు జై జై....లు...
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్..







**అమరావతి,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** పార్లమెంట్‌లో 50 పార్టీలు ఉంటే వైసీపీ మినహా అన్ని పార్టీలు రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంపై మద్దతు తెలపడంతో ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలు రైతులు వైసీపీ మినహా అన్ని రాజకీయ పార్టీలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి మోదీ కి హోం మంత్రి అమిత్ షాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు లోక్ సభ లోక్ సభ స్పీకర్ కు ప్రజలు రైతులు జై జైలు పలికారు రాష్ట్రమంతా సంబరాలు జరుపుకున్నారు కేంద్ర ప్రభుత్వ రాజముద్రతో ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజల ఆశలు ఆశయాలు నెరవేరాయి. పార్లమెంట్లో 50 పార్టీలు ఉంటే వైసిపి మినహా అన్ని పార్టీలు రాజధానిగా అమరావతికి చట్ట భద్రత కల్పించే అంశం పై మద్దతు పలకడం హర్షణీయం. ఈ రాష్ట్రంలో ఓట్లు పొంది, ఇక్కడి నుంచి ఎంపీలుగా ఎన్నికైన వ్యక్తులు మాత్రం రాష్ట్రానికే ద్రోహం చేసేలా చర్యలు వైసీపీ ఎంపీలు వ్యవహరించారు అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును పార్లమెంట్‌లో వైసీపీ ఎంపీలు దుర్మార్గంగా వ్యతిరేకించారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత దీనికి పూర్తి స్థాయి చట్టబద్ధత వచ్చింది. అన్ని విధాలా సహకరించిన ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా లకు రాష్ట్ర ప్రజలు రైతులు ధన్యవాదాలు. రాష్ట్రంలో రైతులు ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు తెలుగుదేశం పార్టీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు పార్లమెంటులో ఉండే అన్ని రాజకీయ పార్టీలను, ఎంపీలను రాష్ట్ర ప్రజలు రైతులు అభినందిస్తున్నారు లోక్‌సభ స్పీకర్ కు, రాజ్యసభ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం రాజకీయ వైరుధ్యాలు, వ్యక్తిగత బేధాభిప్రాయాలు ఉన్నప్పటికీ అన్ని పార్టీలు సహకారం ఇచ్చారు కానీ ఒక్క వైసీపీ మాత్రమే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు





విరుద్ధంగా వ్యవహరించింది.దేశ ప్రయోజనాలు కాపాడేందుకు ప్రాంతీయ పార్టీలు కూడా సహకరిస్తాయి. కానీ రాష్ట్రం నాశనమైనా పర్వాలేదని పట్టుదలగా వ్యవహరించారు. అమరావతి నాశనం అయినా పర్వాలేదని అనుకున్నారు. కేంద్ర ప్రభుత్వ రాజముద్రతో 5 కోట్ల ఆంధ్రుల ప్రజల ఆశలు ఆశయాలు నెరవేరాయి. అమరావతిని ఇక భవిష్యత్తులో ఎవరూ ఏమీ చేయలేరు. జగన్ పాలనలో రాజధాని ఏదో చెప్పలేని దుర్మార్గపు పరిస్థితులను. మా రాజధాని అమరావతి అని చెప్పుకునే పరిస్థితిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకురావడం తో అమరావతి రైతులు జై జైలు పలికారు పార్లమెంటు లో అమరావతికి చట్టబద్ధత దక్కటంతో జయహో అమరావతి, ప్రధాని మోదీ హోంమంత్రి అమిత్ షా నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో భారీ బైక్ ర్యాలీలు ప్రదర్శనలు భారీ కేక్ కటింగ్ లు చేసి అమరావతి లో కూడా సంబరాలు జరుపుకున్నారు అమరావతి ప్రాంతంలోని రైతులు ప్రజలకు మిఠాయిలు పనిచే శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు రాష్ట్రంలో అనేక ప్రాంతాలను భారీగా టపాసులు పేలుస్తూ,పార్టీ శ్రేణులు సంబరాలు పండుగలా జరుపుకున్నారు.

**మా రాజధాని అమరావతి గర్వంగా చెప్పు కొనేలా...**

అమరావతికి చట్టబద్రత బిల్లు ఆమోదం పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ హర్షం వ్యక్తం చేశారు అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ ఆమోదం లభించడంతో ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిఫలంగా నిలిచిందని ఆయన అన్నారు నా రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ నా రాజధాని అమరావతి అనే భావనతోనే ప్రతి ఆంధ్రుడు గర్వంగా చెప్పుకునే రోజు వచ్చిందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు అమరావతి కోసం 1631 రోజులు రైతులు మహిళలు వీరవని తల్లా ఎన్నో కష్టాలు పడి పోరాటం చేసిన రోజులు ఇంకా మర్చిపోలేదని రైతులు మహిళలు కన్నీళ్లు మరువలేమన్నారు ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరగానికి గౌరవానికి ప్రతిగా నిలిచిందన్నారు ఈ బిల్లు ఆమోదం స్వర్ణాంధ్ర నిర్మాణము కీలకమైన నిలుస్తుందని ఆయన ఆశభవం వ్యక్తం చేశారు ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు గత వైసీపీ ప్రభుత్వంలో మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన విమర్శించారు ప్రజావేదికను కూల్చివేయడంతో జగన్ పతనం ప్రారంభమైందని ఆయన తెలిపారు. మళ్లీ మావిగన్ అని, మూడు రాజధాని పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జగన్ చేయడంతో దుర్మార్గమని ఆయన మండిపడ్డారు అమరావతి ఆత్మగౌరవం నిలిచిందన్నారు పార్లమెంట్ రాజధానికి నేడు తిరుగులేని శాసనం దక్కిందని ఆయన తెలిపారు అమరావతికి పట్టిన గ్రహణం నేటితో వీడిందని రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ విభజన చట్టానికి సవరణ చేసే బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు వైసీపీ జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి. నేడు రాష్ట్ర రాజధాని అమరావతి బిల్లు కోసం రాష్ట్రమంతా అండగా నిలబడితే ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నా వైసిపి ఎంపీలు వెన్నుచూపటం దుర్మార్గమని ఆయన అన్నారు తమ ఓటుతో గెలిచిన పార్లమెంటు కు వెళ్ళిన ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రయోజనాల కంటే. వైసిపి నేత లు కక్షలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## సిలువ మోసిన పెడన ఎంఎల్ఏ కృష్ణ ప్రసాద్....



**కృత్తివెన్ను,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** గుడ్ ఫ్రైడే సందర్భంగా బంటుమిల్లి మండలం అర్తమూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన ర్యాలీలో ఏసుక్రీస్తు సిలువను మోశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ ప్రభు యొక్క ఆశీస్సులు మనం దరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని,గుడ్ ఫ్రైడే (గుడ్ ఫ్రైడే ) అనేది యేసుక్రీస్తు సిలువ వేయబడిన మరియు మరణించిన రోజును గుర్తుచేసుకునే ఒక పవిత్రమైన పండుగ. మానవాళి పాపాల కోసం యేసు చేసిన త్యాగాన్ని, ప్రేమను ఈ రోజున క్రైస్తవులు స్మరించుకుంటు గుడ్ ఫ్రైడే జరుపుకుంటామని. ఇది ఉపవాసం ప్రార్థన మరియు ప్రత్యేక ఆరాధనలతో గంభీరంగా జరుపుకునే రోజుఅని ఏసుక్రీస్తు మరణించినప్పటికీ ఈ త్యాగం ద్వారా మానవాళికి పాపాల నుండి విముక్తి, రక్షణ మరియు నిత్యజీవం లభించాయని నమ్ముతారు, అందుకే దీనిని శుభ శుక్రవారం(గుడ్ ఫ్రైడే ) గా జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు క్రైస్తవ సోదరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## మన కలల రాజధాని అమరావతి



**కృత్తివెన్ను,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** డిస్ట్రిక్ట్ టు జీరో వన్ గవర్నర్ వాకర్ వడుపు గోపి గారు శ్రీ విజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు భీమవరం లో అమరావతి శాశ్వతం రాజధానిగా ఏర్పాటు కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ విజయోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 201 డిస్టిక్ గవర్నర్ వాకర్ వడుపు గోపి గారు మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రం ఉన్నదని నిన్నటి రోజున పార్లమెంటు ఉభయ సభలలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి బిల్లు ఆమోదించబడడంతో మన రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతి ఏర్పడిందని అన్నారు. భీమవరం పట్టణ ప్రముఖులు వాకర్ శ్రీ గన్నాబత్తుల శ్రీను గారు మాట్లాడుతూ ఆంధ్రులు గర్వపడే రోజు అని శాశ్వత రాజధాని అమరావతి ఏర్పడడం మనందరికీ గర్వకారణమని రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.ఆల్ ఆల్ వాకర్స్ అధ్యక్షుడు వాకర్ భీమాల శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ అమరావతి రాజధానిగా ఏర్పడటం పై ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాబినెట్ సెక్రటరీ కొప్పినీడి సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఆంధ్రుల ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని రైతుల త్యాగానికి ఫలితం దక్కిందని రాజధాని ఏర్పాట్లు ఏర్పాటులో కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి టీ వీ వీ ప్రసాదు బోండా శ్రీరామ్ ఎస్ హనుమంతరావు భట్టిపోలు శ్రీనివాసరావు అడపా బాబ్జి ఆగిశెట్టి సాయిజీ రావు నల్లం రఘుబాబు జీకే వి ప్రసాద్ బోండా రాంబాబు పావిరాల రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## వీరవల్లి లో ఘనంగా జరిగిన లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, వీరవల్లి సొసైటీ మాజీ అధ్యక్షులు లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చరిత్రలో మరచిపోని విధంగా రాజాడానిగా అమరావతి చట్టబద్ధత అయిన రోజే జన్మదినం అవటంతో తెలుగు దేశం పార్టీ శ్రేణులు అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గుండపనేని ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో లంక అజయ్,లంక హరీన్,మండాడి రవీంద్ర, ఎం పి టి సి సభ్యులు అమృతపల్లి సూర్యనారాయణ, లంక ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. పలువురు అభిమానులు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి,పార్టీకి, పేద ప్రజలకు ఆయన చేసిన సేవలను ప్రస్తుతించారు.

## జి.కొండూరు మండలంలో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు



**జి.కొండూరు,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** గుడ్ ఫ్రైడే సందర్భంగా మండలం లోని అన్ని మిషనరీ చర్చి లలో,పలు క్రీస్తు సంఘాల చర్చి లలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఏసుక్రీస్తు పై రోమన్ ప్రభుత్వం నిందారోపణలు చేసి ఆయనను శిలువ వేశారని క్రైస్తవ సోదరుల విశ్వాసం, నమ్మకం.దీనిని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు గుడ్ ఫ్రైడే జరుపుకుంటారని,ఏసుక్రీస్తు సిలువ లో పలికిన ఏడు మాటలు గురించి చర్చి పాస్టర్, ఫాదర్లు క్రైస్తవులకు వివరించారు.జి.కొండూరు సిఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవ.యు. ఏసుదాసు ప్రత్యేక బోధనలు ప్రార్థనలు నిర్వహించారు.క్రీస్తు చూపిన ప్రేమ, కరుణా, జాలి, సోదరా బావము ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని ఆయన కోరారు. జి.కొండూరులోని ఆర్.సి.యం చర్చి ఫాదర్ ఎం. తామస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ భక్తులు,సంఘ పెద్దలు , తదితరులు పాల్గొన్నారు.

## బకాయిల విడుదల ద్వారా ఉద్యోగులలో ఆర్థిక భరోసా..

- ఫలించిన రాష్ట్ర నాయకత్వ సంప్రదింపులు
- దశల వారీగా ప్రతి సమస్యకు పరిష్కారం
- ఎన్జీజీవో నగర అధ్యక్షులు సిహెచ్ సివిఆర్ ప్రసాద్.

**విజయవాడ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, పెన్షన్ దారులకు ప్రభుత్వం నుంచి రావలసిన వివిధ ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాలను దశలవారీగా ప్రభుత్వం పరిష్కరించడంతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చాలావరకు ఊరట లభించిందని ఏపీ ఎన్జీజీవో నగర శాఖ అధ్యక్షుడు సిహెచ్ సివిఆర్ ప్రసాద్, కార్యదర్శి ఎస్.కె. నజీరుద్దీన్ లు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉద్యోగులు, పెన్షనర్లు, పోలీసు శాఖ సిబ్బంది కి పాత బకాయిల చెల్లింపు కు 7059 కోట్ల విడుదల చేయడం తమ సంఘ రాష్ట్ర నాయకత్వం అనుసరిస్తున్న సామరస్య పూర్వక సంప్రదింపుల ద్వారా నే సాధ్యమైందన్నారు. ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభ పరిణామమన్నారు. తమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అలపర్తి విద్యాసాగర్, డివి రమణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించడంలో సాధించిన విజయానికి ప్రతిఫలమే ఈ బకాయిల విడుదలగా రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి భావిస్తున్నారన్నారు. కొండలా పెరిగిపోయిన బకాయిలను రాష్ట్ర నాయకత్వం ఒక్కొక్క రాతి ముక్కను తొలగిస్తున్న తరహాలో సహనంతో వ్యహరించడంతోనే గతంలో కూడా 13 వేల కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం నుంచి రాష్ట్ర నాయకత్వం రాబట్టగలిగిందాన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను దశలవారీగా చెల్లిస్తున్నప్పటికీ ఈ చెల్లింపులలో మరింత వేగం పెరగాలని ఉద్యోగులు ఆకాంక్షిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళనను అర్థం చేసుకోవడం అభినందనీయమన్నారు. తమ ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఉద్యోగుల సాధక బాధకాలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ, ప్రభుత్వంతో సామరస్య పూర్వకంగా చర్చించి సమస్యల పరిష్కారమే తమ రాష్ట్ర నాయకత్వం లక్ష్యం అన్నారు. అవసరమైన సందర్భాలలో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఆందోళనలకు సైతం నగర శాఖ నాయకులు సిద్ధంగా ఉంటారన్నారు. ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ నిరంతర పోరాటం, నిర్విరామ కృషి, రాష్ట్ర ప్రభుత్వ సానుకూల వైఖరి కలిసి ఉద్యోగులకు మేలు చేసే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయని వారు పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కుల కోసం, ఉద్యోగుల సంక్షేమం కోసం ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అలుపెరగని కృషి చేస్తున్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎ.విద్యాసాగర్ డి వి రమణలకు ఉద్యోగుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాట్లు సివిఆర్ ప్రసాద్, నజీరుద్దీన్ లు తెలిపారు.

## కొమాళ్ళపూడి గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం....




**కృత్తివెన్ను,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం కొమాళ్ళ పూడి గ్రామానికి సంబంధించిన సమస్యల పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పెడన ఎంఎల్ఏ కాగిత కృష్ణ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. కోమాళ్ళపూడి గ్రామంలోని మిగిలిన 1.6 కిలోమీటర్ల మెయిన్ రోడ్డు త్వరితగతిన పూర్తి చేయాలని మరియు నరసాపురం వెళ్ళే బస్సులు ఊరు నుంచి వెళ్లే విధంగా చూడాలని మరియు గ్రామ సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.దీనిపై సానుకూలంగా స్పందించి త్వరలోనే పనులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను డీసీ చైర్మన్ నెక్కంటి భాస్కర రావు, కోమాళ్ళపూడి సర్పంచ్ ప్రత్తిపాటి రామాంజనేయులు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి వివియన్ నరేష్ కొప్పినేటి కోమాళ్ళపూడి నీటి సంఘం ఉపాధ్యక్షులు వలవల రామాంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ బెనర్జీ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు....

## గ్రామ పంచాయతీల్లో ప్రారంభమైన ప్రత్యేక అధికారుల పాలన



**అవనిగడ్డ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన శుక్రవారం నుంచి ప్రారంభమైంది. 2019 ఏప్రియల్ 3వ తేదీన పాలక పగ్గాలు చేపట్టిన పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం గురువారంతో ముగిసింది. పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో వీరి స్థానంలో ప్రత్యేక అధికారుల నియామకం జరిగింది.ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994 సెక్షన్ 143(3) ననుసరించి ప్రత్యేక అధికారుల నియామక అధికారాలు జిల్లా కలెక్టర్ కు ఇస్తూ 2026 మార్చి 11న ప్రభుత్వం జిఓ నెంబర్ 47 జారీచేసింది.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ నియమించిన ప్రత్యేక అధికారులు శుక్రవారం ఆయా గ్రామ పంచాయతీల్లో బాధ్యతలు స్వీకరించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి నూతన పాలకవర్గాలు కొలువుదీరే వరకు లేదా ప్రభుత్వం ఏమైనా కమిటీలు ఏర్పాటు చేసే వరకు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది.

## మానవాళి పాప పరిహారార్థమై ఏసు శిలువునెత్తుకున్నారు - ఫాదర్లు గుజ్జుల మైఖేల్, లూయిస్‌లు





**గుడివాడ,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** ప్రపంచ మానవాళిని పాపాల బారి నుండి రక్షించడానికి ప్రభువైన ఏసుక్రీస్తు శిలువును ఎత్తుకుని మానవాళిని రక్షించారని ఆర్‌సిఎం1,2 ఫాదర్లు గుజ్జుల మైఖేల్, ఎం.లూయిస్‌లు అన్నారు. క్రైస్తవులకు అత్యంత పవిత్రదినమైన గుడ్‌ఫ్రైడేను పట్టణంలో వాడవాడలా క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. స్థానిక ఏలూరురోడ్‌లోని మౌంట్‌కార్మెల్ (ఆర్.సి.ఎం.) చర్చి ఫాదర్ గుజ్జుల మైఖల్, ప్రతాఫ్, కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన్నతేరేజమ్మ (ఆర్‌సిఎం-2) దేవాయలంలో ఫాదర్ మందపాటి లూయిస్, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శిలువ మార్గాన్ని పురవీధులలో తిరుగుతూ శిలువ పాటలను ధ్యానిస్తూ ప్రత్యేక ప్రార్థనలను గావించారు. ఈ సందర్భంగా ఫాదర్లు మాట్లాడుతూ క్యాథలిక్ దేవాలయాల్లో మూడు రోజుల పాటు పాస్కా త్రయాగంను నిర్వహిస్తారన్నారు. క్రీస్తు జన్మించే నాటికి మానవాళి పాపకూపంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఏసుప్రభువు పుట్టకమునుపు మానవుల రక్షణార్ధమై ఎంతోమంది ప్రవక్తలను, రాజులను, న్యాయాధిపతులను భువికి పంపించారన్నారు. వారు ప్రేమను పంచుతూ మానవులను మంచిమార్గములో పెట్టటానికి అనేక శ్రమలను అనుభవించినప్పటికి మానవులు మాత్రం మునుపటి వలే జీవించటం సాగించారన్నారు. మానవులను పాపాల బారినుండి రక్షించడానికి ఆ దేవాదిదేవుడు తన కుమారుడైన ఏసుక్రీస్తును భువిపైకి పంపించారన్నారు. ఆనాటి నుండి ఏసుప్రభువు అనేక బాధలను, కష్టాలను అనుభవిస్తూ ప్రజలకు శాంతి చేకూరాలని వారి పాపాల పరిహారార్ధమై ఆయన శిలువలో మరణం పొందారన్నారు. ప్రభువు పొందిన ఆనాటి కష్టాలను క్యాథలిక్‌లు ఈ తపస్సుకాలంలో 40 రోజులపాటు పట్టణాలు, గ్రామాలలో శిలువ మార్గాలను చేస్తూ ప్రజలకు ప్రభువు పడిన బాధలను తెలియజేయటం జరుగుతుందన్నారు. శుభ శుక్రవారమైన గుడ్‌ఫ్రైడే మూడు రోజుల తర్వాత క్రీస్తు పునర్ధుతాన పండగైన ఈస్టర్‌ను జరుపుకుంటున్నామన్నారు. ప్రతి మనిషి క్రీస్తు మార్గంలో పయనించడానికి శ్రమదినాలు ఎంతో మార్పును తీసుకువస్తాయన్నారు. గుడ్‌ప్రైడే అనంతరం దీక్షాపరులు దీక్షను విరమిస్తారన్నారు. శిలువమార్గాలు పట్టణంలోని ఏలూరురోడ్, నాగవరప్పాడు, రాజేంద్రనగర్, మెయిన్‌రోడ్, ఎజికె, బస్టాండ్, మార్కెట్‌సెంటర్ మీదుగా నిర్వహించారు. పట్టణ పురవీధులలో ప్రదర్శించిన ఏసుక్రీస్తు శిలువ ఘట్టాలతో నిర్వహించిన ర్యాలీ చూపరులను కన్నీళ్ళు తెప్పించింది. అనంతరం దేవుని వాక్యాన్ని ప్రజలకు ఫాదర్ రాకేష్‌లు అందించారు. ఈ కార్యక్రమములో కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, వీరబత్తిన జీవరత్నం, రెబ్బా బాలరాజు, సెబాస్టియన్, క్రీస్తురాజు, భాస్కర్, స్వామిదాసు, విజయరాజు, యూత్ అధ్యక్షుడు ఎం.జోషి, సిస్టర్స్, మరియదళ సభ్యులు, ఉపదేశులు, భక్తులు, ఆర్‌సిఎం2, సభ్యులు పొంగులేటి జయరాజు, బెజ్జం సువర్ణబాబు, ఆయా సంఘ పెద్దలు, వందలాది మంది దీక్షా పరులు, మరియదళ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యున్నత సేవలతో మార్గదర్శిగా నిలుస్తున్న జిల్లా కలెక్టర్ డికే బాలాజీ



● 2 సంవత్సరాల ప్రస్థానంలో అభివృద్ధిలో... సంక్షేమం లో జిల్లాలో చెరగని ముద్ర వేసుకుంటున్న కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ



ఓటర్ల జాబితా మ్యాపింగ్ లో అగ్రస్థానంలో నిలిచినందుకు చీఫ్ సెక్రటరీ చే అవార్డు అందుకుంటున్న కలెక్టర్





గుర్రపు డెక్క తో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన బుట్టలను ఇటీవల జిల్లాకు విచ్చేసిన మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ కు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అందచేస్తున్న జిల్లా కలెక్టర్



మచిలీపట్నం కలెక్టరేట్ లో గాజు సీసాలతో మంచినీటి శుద్ధి కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర తో పాల్గొన్న జిల్లా కలెక్టర్



అనాథ పిల్లల దత్తత



బుడమేరు వరదలు సందర్భంగా మచిలీపట్నం బీచ్ వద్ద పడవలను విజయవాడకు తరలిస్తున్న కలెక్టర్





స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించే దిశగా కొనుగోలుదారుల సమ్మేళనాలు నిర్వహించిన కలెక్టర్



నాగాయలంక యోగాంధ్ర జలవిన్యాసాలు

**మచిలీపట్నం,ఏప్రిల్ 3 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కలెక్టర్ గా 2024 ఏప్రియల్ 4వ తేదీన బాధ్యతలు స్వీకరించి నేటికీ 2 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వారు తనదైన శైలిలో పలు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి జిల్లాపై చెరగని ముద్ర వేశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ కలెక్టరు చేయని విధంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ “శభాష్” అనిపించుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలు చేయడమే కాక,ప్రజా ప్రతినిధులకు తగు గౌరవం ఇస్తూనే, ప్రజలకు అందుబాటులో ఉంటున్న కలెక్టర్ గా డి.కె. బాలాజీ పేరు పొందారు. కృష్ణాజిల్లా చరిత్రలో తన పేరు చిరస్థాయిగా నిలబడే విధంగా కేవలం ప్రభుత్వ కార్యక్రమాలే కాక అన్ని వర్గాల ప్రజలతో మమేకమై అద్భుతమైన అనేక సేవా తత్పర, స్ఫూర్తిదాయక కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా కలెక్టర్ బాలాజీ గారు అమలు చేస్తూ పోతున్నారు. ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రత్యేకించి ఉద్యోగులకు యోగా శిక్షణ తరగతులను నిర్వహించి, తాను స్వయంగా ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగాసనాలు వేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు.రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా. నిర్వహించారు. జిల్లాలోని మొవ్వ మండలం ప్రముఖ నాట్య క్షేత్రమైన కూచిపూడిలో కూచిపూడి నృత్య భంగిమలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినందుకు రాష్ట్రస్థాయిలో లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా స్వీకరించారు. జిల్లాలో 2024 సాధారణ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా ప్రశాంతంగా నిర్వహించి అందరి మన్ననలు పొందారు.ఒకానొక సందర్భంలో కృత్తివెన్ను మండలంలోని నిడమర్రు పంచాయతీలోని గౌడు పాలెం ఎస్సీ కాలనీలో ఎన్నికలు బహిష్కరించాలని అక్కడి ప్రజలు నిర్ణయించినప్పుడు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా ఎస్పీ తో కలిసి అక్కడికి వెళ్లి ప్రజలతో మమేకమై కుటుంబ సభ్యులుగా వారితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చి, ఎన్నికల్లో ఓటు వేసేందుకు అంగీకరించేలా ఎంతగానో కృషి చేయడం ఆ విషయం తెలిసి ఎన్నికల కమిషన్ స్ఫూర్తిదాయకమంటూ అభినందించటం చెప్పుకోదగ్గ విషయం. 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో అనుసంధానం చేసే ప్రక్రియలో అగ్రస్థానంలో నిలవడంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రములను అందుకున్నారు. మచిలీపట్నం నగరంలోని కలెక్టరేట్ లో ప్లాస్టిక్ వాడకం నిషేధించి కఠినంగా అమలుపరిచారు. ఇందులో భాగంగా ఒక పేద మహిళల జీవామృతం కు బ్యాంకు ద్వారా పిఎంఈజీపి కింద 15 లక్షల రూపాయల రుణం మంజూరు చేయించి, “ అమృత కృష్ణ” పేరుతో ప్రత్యేకించి గాజు సీసాలతో ఒక మంచినీటి శుద్ధి కేంద్రాన్ని” ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారమే కాకుండా కలెక్టరేట్ లో అన్ని శనివారాలలో ప్రత్యేకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ - ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టి చెత్తాచెదారాలు లేని పరిశుభ్ర వాతావరణానికి శ్రీకారం చుట్టారు. స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాల విభాగంలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డు 2025 ను పొందే విధంగా కలెక్టర్ విశేషంగా కృషి చేశారు.అంతే కాకుండా మచిలీపట్నం నగరంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు అగ్రస్థానంలో నిలిచి అవార్డుతో ప్రత్యేక గుర్తింపు సాధించారు. ప్రతి శనివారం కలెక్టరు కార్యాలయ ప్రాంగణంలోకి కాలినడకన గాని, సైకిల్ పైన గాని రావాలని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని గత కొన్ని నెలలుగా పకడ్బందీగా అమలు చేస్తున్నారు. తద్వారా శబ్ద కాలుష్యము, వాయు కాలుష్యము నివారించి పర్యావరణ పరిరక్షణకు తనవంతు తీవ్రమైన కృషి చేస్తూ అందరికీ ఆదర్శనీయులుగా నిలుస్తున్నారు.జిల్లాలో గతంలో ఎన్నడూ లేనివిధంగా తల్లిదండ్రులు లేని పిల్లలు అనాధలుగా మిగిలిపోకూడదని సత్సంకల్పంతో 23 మంది పిల్లల దత్తత ఇచ్చే కార్యక్రమానికి ఎంతగానో కృషి చేశారు. ప్రతి కుటుంబంలో ఒకరు వ్యాపారవేత్తగా తయారు కావాలని ఉద్దేశంతో 300 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రోత్సాహం ఇచ్చి, బ్యాంకు రుణాలు మంజూరు చేయించి, వారు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేకంగా పెద్ద, పెద్ద వ్యాపారస్తులు, హోటల్ల యజమానులతో ప్రత్యేక కొనుగోలుదారులు.. అమ్మకందారుల సమ్మేళనాలు నిర్వహించారు. ఆ క్రమంలో చాలామందికి హోటల్ యజమానులతో వ్యాపార లావాదేవీలు అనుసంధానం చేయించారు. పంట కాలువల్లో వృధాగా పెరుగుతున్న గుర్రపుడెక్కతో వివిధ రకాల బుట్టలు, చాపలు, టోపీలు వంటి హస్త కళాకృతులను తయారు చేయుటలో డి ఆర్ డి ఏ ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్రంలోనే తొలిసారిగా మచిలీపట్నం మండలం చిన్నాపురంలో ప్రత్యేక శిక్షణ ఇప్పించి వారి వస్తువులకు హయలూమ్స్ బ్రాండింగ్ పేరుతో 10 లక్షల రూపాయల మార్కెటింగ్ సౌకర్యం కల్పించి పెద్ద ఎత్తున జీవనోపాదులు పెంపొందించారు. ఇటీవల రాష్ట్రానికి విచ్చేసిన మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ కు గన్నవరం విమానాశ్రయం లో జిల్లా కలెక్టర్ గుర్రపు డెక్క తో తయారు చేసిన పెట్టెను అందజేసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఈ (ఎలక్ట్రానిక్) సైకిల్ లను ప్రవేశపెట్టి దాదాపు 500 ఎలక్ట్రానిక్ సైకిల్లను దాదాపు 11 వేల రూపాయల రాయితీ ధర తో స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేశారు. ఆయిల్ ఫామ్ ద్వారా అధిక ఆదాయం పొందవచ్చనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా రైతులకు పలు అవగాహన సదస్సులు నిర్వహించి వారిని చైతన్య పరిచారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని, పీఎండిఎస్ ద్వారా 32 రకాల విత్తనాలతో తొలకరి జల్లులు కురవకముందే పంట పొలాల్లో వేసుకుంటే వ్యవసాయం లాభసాటి అవుతుందని రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుడమేరు వరదల సందర్భంగా జిల్లా యంత్రాంగంతో సహా ప్రజలందరిని అప్రమత్తం చేసి కంట్రోల్ విభాగం ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాత్రింబవళ్లు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా విజయవాడలో బుడమేరు వరదల కారణంగా అక్కడి ప్రజలు అవస్థలు పడుతుంటే వివిధ రకాల సేవలు అందించే నిమిత్తం రాత్రింబవళ్లు కష్టపడి మత్స్యకారులను ఒప్పించి మచిలీపట్నం నుండి 150 మంది మత్స్యకారులు, 75 పడవలను సిద్ధం చేసి అక్కడికి పంపించారు. రాష్ట్రంలో ఈ (ఎలక్ట్రానిక్)కార్యాలయ దస్త్రాలను వేగవంతంగా పరిష్కరించడంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అగ్రస్థానంలో నిలిచి రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ప్రశంసలు అందుకున్నారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని బాలికలకు శానిటరీ ఇన్సినిరేటర్లు లేకపోవడంతో ఇబ్బంది పడుతుంటే గుర్తించి ఈసారి 2026 నూతన సంవత్సరం రోజున ప్రభుత్వ అధికారులు ఎవరూ కూడా పుష్పగుచ్చాలు గాని, మిఠాయిలు గాని తీసుకుని రావద్దని స్పష్టంగా తెలియజేసి బాలికలకు అవసరమైన శానిటరీ ఇన్సినేరేటర్లు తోపాటు సంక్షేమ వసతి గృహాల్లో నేలపై కూర్చొని చదువుకుంటున్న విద్యార్థులకు అవసరమైన చిన్నపాటి బల్లలను తీసుకొని రావాలని” కృష్ణ సంకల్పం “ అనే పేరుతో పిలుపునిచ్చారు. దీంతో జిల్లా అధికారులందరీ నుండి అనూహ్య స్పందన వచ్చి వాటిని తీసుకొని రావడంతో సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్ ని ఎంతగానో అభినందించారు. జిల్లాలో 150 మందికి కారుణ్య నియామకాలను, 132 మందికి వివిధ హోదాలలో పదోన్నతులు కల్పించారు. సమాజంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ ప్రైవేటు ప్రజల భాగస్వామ్యం పి...4 కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తూ జిల్లాలో ఇప్పటివరకు 78 వేలకు పైగా బంగారు కుటుంబాలను గుర్తించి అందులో 44,270 బంగారు కుటుంబాలను 2,903 మార్గదర్శియులకు దత్తత కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారు. జిల్లాలో ప్రతి సోమవారం జరిగే మీకోసం కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని ఎప్పటికప్పుడు సూచించడం జరుగుతున్నది. ఆ ప్రకారం జిల్లాలో ఇప్పటివరకు 41,578 అర్జీలు రాగా అందులో 81 శాతం 33,653 అర్జీలను పరిష్కరించారు. మిగిలినవి వివిధ దశలో పురోగతిలో ఉన్నాయి. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కనీస అభ్యసనంలో వెనుకబడి ఉండటం గమనించి వారికి ఆయా గ్రామాల్లో దగ్గరుండి శ్రద్ధ వహించి చదువు చెప్పడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన 1800 మంది నిర్మాణ వాలంటీర్లను ప్రత్యేకంగా నియమించి ఫౌండేషనల్ లిటరసీ న్యూమరసి (ఎఫ్ ఎల్ ఎన్ )ప్రాథమిక విద్య బోధించేందుకు కృషి చేస్తున్నారు. జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా పారిశ్రామిక వార్డులలో యూనిట్లు మంజూరై వివిధ కారణాల వలన ఆగిపోయిన దాదాపు 300 పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక అధికారులను నియమించి త్వరితగతిన నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించే విధంగా ఎంతగానో కృషి చేస్తున్నారు. జిల్లాలో 22ఖ భూముల నిషేధిత జాబితాలో పెద్ద ఎత్తున ఉన్న ప్రజల భూములను తొలగించి వారినీ అన్ని విధాల ఆదుకున్నారు. జిల్లా అధికారులకు ఎంతటి పెద్ద సమస్య వచ్చినా దాన్ని లోతుగా అధ్యయనం చేసి చాకచక్యంగా పరిష్కార మార్గం చూసి అధికారులకు ఎంతగానో మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సలహాలు సూచనలతో జిల్లాను వివిధ రంగాలలో ప్రగతి ప్రధాన నడిపిస్తున్నారు.



కాలుష్య నివారణలో భాగంగా ఈ సైకిల్ లను ప్రోత్సహిస్తూ మంత్రి కొల్లు రవీంద్ర తో కలిసి ఈ సైకిల్ పై “కలెక్టర్”





కూచిపూడి, మచిలీపట్నం బీచ్, ఘంటసాల బౌద్ధ స్తూపం వద్ద యోగ ఆంధ్ర కార్యక్రమాలు



స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

ప్రశాంతంగా సాధారణ ఎన్నికల నిర్వహణలో కలెక్టర్ డి. కే.బాలాజీ








Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

